
# భారతీయ ధార్మిక గ్రంథాల్లో

# మహనీయ ముహమ్మద్

(సల్లల్లాహు అలైహి వసల్లం)



Bharatiya Dharmika Grandhallo
Mahaneeya Muhammad (SAS)
(Telugu)

భారతీయ ధార్మిక గ్రంథాల్లో

# మహనీయ ముహమ్మద్(స)


మూలం (హిందీ)
డాక్టర్ ఎం.ఎ. శ్రీవాస్తవ్

అనువాదం
అబుల్ ఫౌజాన్
M.A. (Islamic Studies) M.A. (Urdu)
Hindi Bhasha Ratna



TRUST

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్
సందేశభవనం, లక్కడ్‌కోట్, ఛత్తాబజార్
హైదరాబాద్-500 002.

**Bharatiya Dharmika Grandhallo Mahaneeya Muhammad (SAS)**

**Hazrat Muhammad Aur Bharatiya Dharm Grandh (Telugu)**

**TIP Series No.** : **237**

Written by : Dr. M.A. Srivastav

Translated by : Abul Fouzan (Cell: 9963867432)

All Rights Reserved with Publishers

5th Edition : October 2020

Copies : **1000**

**Price** : **Rs. 40**

ISBN : 978-81-88241-88-0

Published by : **Telugu Islamic Publications Trust (Regd.)**
Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad-500 002. India.
Phone: 24564583
Fax : +91 +40 – 24576237
e-mail: tiphyderabad@rediffmail.com

Typeset by : Geeturai Graphics
Lakkadkot, Hyderabad-2.

Printed at : : Cosmic Printers
Lakkadkot, Hyderabad-2.

# విషయ సూచిక


1) భారతీయ ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్(స) 8

2) వేదాల్లో మహనీయ ముహమ్మద్(స) 10

'నరాషన్స్' నైతిక ప్రత్యేకతలతో మహనీయ ముహమ్మద్ ఉత్తమ గుణాల పోలిక 12

1) మధురభాషి, 12

2) అగోచరాల జ్ఞానం కలిగి ఉండటం 13

3) కాంతులీనే సుందర వదనుడు 14

4) పాపాల నుండి శుభ్రపరుచువాడు 15

5) సతీమణులలో సారూప్యత 16

6) ప్రదేశంలో సారూప్యత 17

7) ఇతర పోలికలు లేక సారూప్యం 18

3) పురాణాల దృష్టాంతములు 25

1) భవిష్య పురాణం, మహనీయ ముహమ్మద్(స) 25

2) సంగ్రామ పురాణపు భవిష్యవాణి 27

4) కల్కి అవతారము,మహనీయ ముహమ్మద్(స) 30

1) అవతారానికి అర్థం లేక భావం 30

2) చివరి అవతారం రాకకు సంబంధించిన చిహ్నాలు, సూచనలు 31

3) కల్కి అవతరించేస్థానం లేక ప్రదేశం 34

4) జన్మతేది 35

5) చివరి అవతారం యొక్క ప్రత్యేకతలు 36

| | | |
|---|---|---|
| | ఎ) అశ్వారోహి, ఖడ్గధారి | 36 |
| | బి) దుష్టశిక్షణ | 37 |
| | సి) జగద్పతి | 39 |
| | డి) నలుగురు సోదరుల సహకారం పొందినవాడు | 40 |
| | ఇ) అంతిమ అవతారం (అంతిమ ప్రవక్త) | 41 |
| | ఎఫ్) హితబోధ, ఉత్తరం వైపుకు వెళ్ళటం | 41 |
| | జి) అష్టైశ్వర్య గుణాన్వితుడు | 41 |
| | హెచ్) శరీరం నుండి సువాసన వెలువడటం | 46 |
| | ఐ) అనుపమ కాంతివంతమైన ముఖవర్చస్సు | 47 |
| | జె) దైవవాణి ప్రచారకుడు | 48 |
| **5)** | ఉపనిషత్తుల్లోను మహనీయ ముహమ్మద్(స) ప్రస్తావన | **50** |
| **6)** | ప్రాణనాథ్ (ప్రణామి) వర్గం వారి బోధనలు | **53** |
| **7)** | బౌద్ధమత గ్రంథాలు– మహనీయ ముహమ్మద్(స) | **54** |
| | ఎ) చివరి బౌద్ధుడు 'మైత్రేయ్', మహనీయ ముహమ్మద్ | 54 |
| | బి) 'మైత్రేయ్'తో మహనీయ ముహమ్మద్(స) సారూప్యత | 55 |
| **8)** | జైనమతము, మహనీయ ముహమ్మద్(స) | **62** |

# ముందుమాట

దేవుడు అత్యంత దయకలవాడు, అపార కృపాశీలుడు. ఆయన సృష్టికర్త, యజమాని, ప్రభువు. ఆయన తన సృష్టిలో మానవుడికి ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. మానవులకు ఆయన ప్రసాదించిన కరుణాకటాక్షాలను లెక్కించటం ఎవరి తరమూ కాదు. సన్మార్గాన్ని చూపించడానికి, సరైన జీవిత విధానాన్ని నేర్పడానికి ఆయన, ప్రతిజాతిలో, ప్రతి దేశంలో ప్రతి మానవ సమాజంలో తన ప్రవక్తల్ని, సందేశహరుల్ని పంపించాడు. ఇది మానవులకు ఆయన ప్రసాదించిన గొప్పవరం. దాన్నే దివ్యఖుర్‌ఆన్ ఇలా ప్రస్తావించింది.

'హెచ్చరిక చేసేవాడెవ్వడూ రాని జాతి ఏదిలేదు' (ఫాతిర్– 24)

అవతారమంటే, దేవుడు స్వయంగా మానవాకారంలో భూమిపైకి వస్తాడనే అర్థం లేక భావం ఎంతమాత్రం కాదు. దానికి బదులు ఆయన, తన ప్రవక్తల్ని, అవతారాల్ని పంపిస్తాడు. చివరికి ఈ పరంపర మహనీయ ముహమ్మద్(స) గారితో సమాప్తమైపోయింది. స్వామీ వివేకానందుడు, గురునానక్ జీ లాంటి గురువులు దైవదౌత్యం, దైవసందేశహరులు అనే విశ్వాసాన్ని లేక భావనను సమర్థించారు. అవతారానికి అర్థం, మానవుల సాఫల్యం కోసం దేవుడు తన ప్రవక్తల్ని, సందేశహరుల్ని పంపించటం అని పండిత్ సుందర్‌లాల్, శ్రీ బల్‌రామ్‌సింగ్ పరిహార్, డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్, డాక్టర్ పి. హెచ్ చోబె, డాక్టర్ రమేష్ ప్రసాద్‌గార్గ్, పండిత్ దుర్గాశంకర్ సత్యార్థిలాంటి జ్ఞానులు తెలిపారు. ప్రాణనాథ్ వర్గపు ప్రఖ్యాత తత్వజ్ఞాని శ్రీ కశ్మీర్‌లాల్ భక్త్ కూడా ఈ సత్యాన్ని బాహాటంగా అంగీకరించారు.

బైబిల్, తౌరాత్, ఇంకా ఇతర ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్(స) రాక గురించిన భవిష్యవాణులు లభిస్తాయి. భారతీయ ధార్మిక గ్రంథాల్లో సైతం, ఆయనగారి రాకకు సంబంధించిన భవిష్యవాణులున్నాయి. సనాతన (హిందూ) ధర్మం, బౌద్ధ, జైన మతాల ధార్మిక గ్రంథాల్లో కూడా ఇలాంటి భవిష్యవాణులు మనకు లభిస్తాయి. ఈ చిరుపుస్తకంలో వాటన్నిటిని

ఒకచోట చేర్చి, సమర్పించటానికి ప్రయత్నించటం జరిగింది.

దైవ సందేశహరులను, అవతారాలను దేవుడు పంపటానికి ఒక ప్రత్యేక లక్ష్యం ఉంటుంది. ప్రజల్లో మూఢాచారాలు, దురాచారాలు చోటుచేసుకోవటం వల్లనూ, ధర్మం తన నిజరూపాన్ని కోల్పోవటం వల్లనూ, వాస్తవ ధర్మంలో చేర్పులు, మార్పులు జరగటం వల్లనూ– దేవుడు తన ప్రవక్తలు, అవతారాలు పంపాడు. వీరు నిజధర్మాన్ని తిరిగి వాస్తవరూపంలో ప్రజల ముందుకు తెచ్చారు. ఇంకా ఏకేశ్వరుని వైపుకు ప్రజలకు పిలుపునిచ్చారు. మహనీయ ముహమ్మద్(స) అరుదెంచే సమయంలో ప్రపంచ పరిస్థితులెలా ఉన్నాయో పరిశీలించండి. మహనీయ ఏసుక్రీస్తు తర్వాత దాదాపు ఐదువందల సంవత్సరాల సుదీర్ఘకాలం గడిచిపోయింది. ప్రవక్తలిచ్చిన హితబోధనల్ని ప్రజలు మరిచిపోయారు, మరుగు పరిచారు. ప్రవక్తల బోధనల్లో మార్పులు, చేర్పులు జరగడం వల్ల అవి అనుమానాస్పదమైపోయాయి. నిజమైన ధర్మానికి బదులు అధర్మం ప్రబలిపోయింది. దైవభీతి, దైవ పరాయణత్వం లోపించాయి. మానవులు తమ నిజప్రభువునే మరిచిపోయారు. అనేక దేవుళ్ళను ఏర్పరుచుకున్నారు. చివరికి మానవులు ఎంత దిగజారారంటే వారు చెట్లను, కొండల్ని, అగ్నిని, నీటిని, వాయువును, భూమిని, చంద్రున్ని, సూర్యున్ని- ఈవిధంగా లెక్కలేనన్ని వస్తువుల్ని ఆరాధించటంలో, పూజించటంలో మునిగిపోయారు.

ఇటువంటి పరిస్థితుల్లో మహనీయ ముహమ్మద్(స) వచ్చారు. ఆయన దైవప్రవక్తగా, సందేశహరునిగా ఒక మహోన్నత, పవిత్ర విప్లవాన్ని తెచ్చిచూపారు. ఆయనగారు ఒక కొత్త ధర్మాన్ని తీసుకురాలేదు. మానవజాతి ప్రారంభం నుండి వస్తున్న ప్రాచీన ధర్మాన్నే (ఇస్లామ్‌నే) ఆయన మళ్ళీ పరిచయం చేశారు. అందులో చోటుచేసుకున్న మార్పులు, చేర్పులు తొలగించి అసలు ధర్మాన్ని నిజరూపంలో సమర్పించారు. ఆయనగారు మానవులకు వారి నిజస్థానాన్ని గుర్తుచేశారు. చెడువిశ్వాసాల్ని, భావనల్ని ఖండించారు. మానవుల

యజమాని, ప్రభువు, సృష్టికర్త అయిన దేవుడు ఒక్కడే, కేవలం ఒక్కడే అని, ఆయన నిరాకారుడని, మానవులు కేవలం ఆయనకే దాస్యం చేయాలని, దాసోహమనాలని, ఆయన్నే ఆరాధించాలని హితబోధ చేశారు. ఈ విశ్వాసాన్ని, ఈ స్వచ్ఛమైన నడవడికను నిరాకరించినవారు మార్గవిహీనులవుతారనీ, చెడుమార్గంపై పయనిస్తారని, అలాంటివారి జీవిత పయనం ఏవిధంగా సఫలీకృతమవుతుందని నిలదీశారు.

జీవితం సరళంగా, ప్రశాంతంగా, లక్ష్యపూరితంగా, సఫలీకృతంగా గడవాలంటే మహనీయ ముహమ్మద్(స) ప్రతిపాదించిన హితబోధనల్ని పాటించాలి. ఆయన చూపించిన మార్గంపై నడవాలి. అప్పుడే ఇహమొక్కటే కాదు, పరలోక జీవితం కూడా బాగుపడుతుంది. భారతీయ ధార్మిక గ్రంథాల్లో, రాబోయే అవతారం గురించి కనిపించే ప్రస్తావనలు మహనీయ ముహమ్మద్(స)ను సూచిస్తున్నాయన్నది వాస్తవం. ఈ వాస్తవం మరుగున ఉండలేకపోయింది. సత్యాన్ని ప్రస్ఫుటం చేసే దిశలో, ఈ చిరుపుస్తకం ఒక ప్రయత్నం మాత్రమే. సత్యాన్ని తెలుపటం, తెలుసుకోవటమే దీని ఉద్దేశ్యం. ఇందులో చూపిన దృష్టాంతాల్లో, వాస్తవాల్లో ఏదైనా పొరపాటు జరిగిఉంటే, లేక ఏదైనా లోపముంటే, దయతో మాకు తెలియపరచగలరని మనవి చేస్తున్నాము. దైవం మా ఈ ప్రయత్నాన్ని స్వీకరించుగాక!

న్యూఢిల్లీ

సెప్టెంబర్ 12, 1997

డాక్టర్ ఎం.ఎ. శ్రీవాస్తవ్

## భారతీయ ధార్మిక గ్రంథాల్లో
# మహనీయ ముహమ్మద్(స)

సత్యం ఎల్లప్పుడూ స్పష్టంగానే ఉంటుంది. దానికి సాక్ష్యం అవసరం లేదు. సత్యాన్ని మనం అర్థం చేసుకోలేకపోవడం లేదా కొందరు దీన్నుండి మనల్ని దూరం చేయడానికి ప్రయత్నించడం వేరే విషయం. అంతిమ ప్రవక్త మహనీయ ముహమ్మద్(స)రాకకు సంబంధించిన భవిష్యవాణులు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులో ఉన్నాయన్న వాస్తవం మరుగున ఉండలేకపోయింది. మానవతావాదులు, సత్యాన్వేషకులైన విద్వాంసులు ఈ విషయానికి సంబంధించి నిరాకరించలేని సాక్ష్యాధారాలను చూపించారు. దానివల్ల సత్యం ప్రస్ఫుటమయ్యింది.

ఉష్ట్రోరోహి (ఒంటెపై స్వారీ చేసే) మహోన్నత వ్యక్తి రాక గురించి వేదాల్లో ఉన్న భవిష్యవాణి మహనీయ ముహమ్మద్(స) గురించినదే. వేదాల ప్రకారం ఈ ఉష్ట్రోరోహి (ఒంటెపై స్వారీ చేసే) వ్యక్తి పేరు 'నరాశంస్'. నరాశంస్ అనే పదానికి, అరబీ అనువాదం ముహమ్మద్. నరాశంస్ గురించి చెప్పబడిన సర్వవిషయాలు, ప్రత్యేకతలు మహనీయ ముహమ్మద్(స)కు సరిపోతాయి. పురాణాల్లో ఉపనిషత్తుల్లో పేర్కొనబడిన 'కల్కి అవతారం' సర్వ లక్షణాలు కూడా మహనీయ ముహమ్మద్‌గారికే వర్తిస్తాయి. 'కల్కి అవతారం' గుణగణాలు చివరి ప్రవక్త మహనీయ ముహమ్మద్(స) గుణగణాలు జీవిత చరిత్ర ఒకేలా ఉన్నాయి. అంతేకాదు, ఉపనిషత్తుల్లో ఆయనగారి పేరును

స్పష్టంగా పేర్కొంటూ, ఆయన్ను దైవ సందేశహరునిగా తెలుపటం జరిగింది. పురాణాల్లో, ఉపనిషత్తుల్లో దేవుడు కేవలం ఒక్కడే అని, ఆయనకు ఎవ్వరూ కూడా భాగస్వామి లేడని కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. 'అల్లాహ్' అనే పదాన్ని కూడా ఈ గ్రంథాల్లో అనేకసార్లు ప్రయోగించటం జరిగింది. బౌద్ధ, జైన మత గ్రంథాల్లో కూడా మహనీయ ముహమ్మద్(స) గురించిన భవిష్యవాణిలున్నాయి.

ఈ వాస్తవాల నేపథ్యంలో మానవులందరిని సమైక్యపరిచి, మానవ సమైక్యతను చాటిచెప్పడానికి సర్వమానవ సమైక్యతకు ఫలదాయికమైన ప్రయత్నాలు చేయటానికి ఎంతో అవకాశముంది. ఈ ఆధునిక కాలంలో ఇలాంటి ప్రయత్నాలు ఎంతైనా అవసరం. విద్వేషం, మతతత్వం వికృతనాట్యం చేస్తున్న ఈ వినాశకర కాలంలో, ఈ వాస్తవాలు విడిపోయిన సోదరుల్ని వాటి ద్వారా కలుపవచ్చును. హింసా, దౌర్జన్యం, విద్వేషం మచ్చుకైనా కానరాని నైతికత్వంతో కూడిన ఒక సత్సమాజ నిర్మాణం దీనిద్వారా సాధ్యమవుతోంది. ఈ ఉద్దేశ్యంతోనే సర్వవాస్తవాలను వెలికితీసి, ఏకపరిచి మీముందు ప్రదర్శి స్తున్నాము. మా ఈ ప్రయత్నంలో మేమెంతవరకు కృతార్థులమయ్యామో మీరే నిర్ణయించగలరు. ఈ వాస్తవాలు హృదయ కుహరాల్లో చోటుచేసుకొని, మానవ కళ్యాణం కోసం పాటుపడేలా మనందరినీ ప్రోత్సహిస్తాయని ఆశిస్తున్నాము. ఈ చిరుపుస్తకంలో డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారి పరిశోధనాత్మక గ్రంథాలైన 'నరాశంస్– అంతిమ రుషి' ఇంకా 'కల్కి అవతారం– ముహమ్మద్ సాహెబ్' పుస్తకాలలోని సమాచారమే కాక ఇతర ఆధారాల ద్వారా లభించిన సమాచారాన్ని, వాస్తవాల్ని కూడా చేర్చటం జరిగింది.

# 2. వేదాల్లో మహనీయ ముహమ్మద్(స)

వేదాల్లో 'నరాషన్స్' లేక 'ముహమ్మద్'రాక గురించి వచ్చిన భవిష్యవాణి ఆశ్చర్యజనకమైన విషయమేమీ కాదు, ధార్మిక గ్రంథాల్లో ప్రవక్తల రాకకు సంబంధించిన ముందస్తు వార్తలు ఇవ్వబడుతూనే వచ్చాయి. అయితే ఒక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మహనీయ ముహమ్మద్(స)కు సంబంధించిన భవిష్యవాణులు, వివిధ ధార్మిక గ్రంథాల్లో ఎంత విరివిరిగా, పుష్కలంగా వచ్చాయో అన్ని ఏ ఇతర ప్రవక్తల గురించి రాలేదు. క్రైస్తవుల, యూదుల; బౌద్ధుల ధార్మిక గ్రంథాల్లో మహనీయ ముహమ్మద్(స) చివరి ప్రవక్తగా రాబోతున్నారనే భవిష్యవాణులున్నాయి.

వేదాల్లో ఉపయోగించిన 'నరాషన్స్' అనే పదము, 'నర్' మరియు 'ఆషన్స్' అనే రెండు పదముల కలయిక వల్ల ఏర్పడింది. 'నర్' అనగా నరుడు, మానవుడు, ఇక 'ఆషన్స్' అంటే పొగడబడిన లేక ప్రశంసించబడిన అని అర్థం వస్తుంది. సాయన ఆచార్యుడు (పద్నాలుగవ శతాబ్దపు వేదవ్యాఖ్యానకర్త) 'నరాషన్స్'కు అర్థం మానవుల ద్వారా ప్రశంసించబడిన[1]అని చెప్పాడు.

ఇది కర్మధారయ సమాసమునకు చెందిన శబ్దం. దీన్ని విడదీస్తే "నరశ్చాసౌ-ఆషన్స్" అంటే 'ప్రశంసించబడిన మానవుడు' అని వస్తుంది. డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు ఇలా అంటారు.

'అందుకని ఈ పదమును ఏదో దేవతగా కూడా భావించరాదు.

---

1. నరాశంస: యోనరై: ప్రశస్యతే (సాయన ఆచార్యుని భాష్యము – రుగ్వేద సంహిత. 5–5–2)
అసలు మంత్రం ఈవిధంగా ఉంది
నరాశంస: సుషూదతీమం యజ్ఞమదాభ్య:–కవిర్హి మధుహస్త్య:
స్వామి దయానంద్ సరస్వతిగారు కూడా ఇదే అర్థాన్ని తెలిపారు. (రుగ్వేదము-హిందీ భాషణము, పేజి. 25– దీన్ని ఆర్యసమాజం వారు ప్రచురించారు)

స్వయంగా 'నరాషన్స్' అనే పదమే, ఎవరయితే 'ప్రశంసించబడ్డాడు' అనే ప్రత్యేక గుణాన్ని తెలుపుతుందో, అతను మనుష్యుడనే విషయాన్ని తేటతెల్లం చేస్తున్నది. ఒకవేళ ఎవరైనా 'నర్' అనే పదాన్ని దేవతా సంబంధమైనదని భావిస్తే, దానికి స్పష్టమైన సమాధానమేమిటంటే, 'నర్' అనే పదము దేవతలకు పర్యాయపదమూ కాదు, దేవతలలోని ఏదో ఒక ప్రత్యేక జాతిని సూచించే పదమూ కాదు. (నరాషన్స్ – అంతిమ రుషి. రచన డాక్టర్ వేధప్రకాశ్ ఉపాధ్యాయ్ పేజి–5)

'నర్' అనే పదానికి అర్థం నరుడు, మానవుడు అని వస్తుంది. 'నర్' అనేది మానవుని కోసం వాడబడే పర్యాయపదాల్లో ఒకటి. 'నరాషన్స్'లాగానే ముహమ్మద్ అనే పదానికి అర్థం 'ప్రశంసించబడిన'అని వస్తుంది. ముహమ్మద్ అనే పదము 'హమ్ద్'అనే మూలం నుండి వచ్చింది. హమ్ద్ అంటే 'ప్రశంసించటం' అని అర్థం వస్తుంది. ఇక ముహమ్మద్ అంటే ప్రశంసించ బడినవాడు, లేక ప్రశింసించబడిన వ్యక్తి అని అర్థం వస్తుంది. రుగ్వేదంలో 'కీరి'అనే పేరు వచ్చింది. దీని అర్థం దేవున్ని స్థుతించేవాడు, దేవున్ని కీర్తించేవాడు' అని వస్తుంది. 'అహ్మద్' అనే పదానికి కూడా అచ్చం ఇదే అర్థం వస్తుంది. 'అహ్మద్'అనేది మహనీయ ముహమ్మద్(స) ఇంకొక పేరు. (పండిట్ రవీంద్రనాథ్ త్రిపాఠి గారి వ్యాసం– కాంతి వారపత్రిక 28 అక్టోబర్ 4 నవంబరు 1990 సంచిక) రుగ్వేదంలోని అసలు శ్లోకం ఇలా ఉంది.

యో రధ్రస్యోచోదితాయః కృశస్యయో
బ్రహ్మణో నాధమానస్య కీరైః (రుగ్వేదం: 2–12–6)

వేదాల్లో, రుగ్వేదం అన్నిటికంటే ప్రాచీనమైనది. అందులో 'నరాషన్స్' పదంతో ప్రారంభమయ్యే ఎనిమిది మంత్రాలున్నాయి. రుగ్వేదంలోని మొదటి మండలం, పదమూడవ సూక్తములోని మూడవ మంత్రం, పద్దెనిమిదవ సూక్తము తొమ్మిదవ మంత్రం, నూట అరవ సూక్తములోని నాలుగవ మంత్రంలో 'నరాషన్స్'ను పేర్కొనటం జరిగింది. రుగ్వేదంలోనే రెండవ

మండలం, మూడవ సూక్తములోని రెండవ మంత్రంలో, ఐదవ మండలం ఐదవ సూక్తములోని రెండవ మంత్రంలో, ఏడవ మండలం రెండవ సూక్తంలోని రెండవ మంత్రంలో, పదవ మండలం అరువై నాలుగవ సూక్తము లోని మూడవ మంత్రంలో, నూట నలభై రెండవ సూక్తములోని రెండవ మంత్రంలో కూడా 'నరాషన్స్' శీర్షికతో ప్రస్తావనలు వచ్చాయి. సామవేద సంహితంలోని (1319)వ మంత్రంలో ఇంకా వాజస్నేయ సంహితంలో 28వ అధ్యాయం, 27వ మంత్రంలో కూడా 'నరాషన్స్' గురించిన ప్రస్తావనలు వచ్చాయి. తైత్రియ ఆర్యన్క శత్పత బ్రాహ్మణం గ్రంథాల్లోనే కాక యజర్వేదం, సామవేదం, ఆధ్వరణ వేదాల్లో కూడా 'నరాషన్స్' గురించిన ప్రస్తావనలు వచ్చాయి.

## 'నరాషన్స్' నైతిక ప్రత్యేకతలతో మహనీయ ముహమ్మద్(స) ఉత్తమ గుణాల పోలిక

వేదాల్లో 'నరాషన్స్'ను ప్రశంసించటం గురించి పేర్కొనటం జరిగింది. నిజానికి రుగ్వేద కాలంలో లేక కృతాయుగంలో,యజ్ఞాల సందర్భంలో 'నరాషన్స్'ను ఆహ్వానించేవారు, పిలిచేవారు. దీనికోసం 'ప్రియమైన' అనే పదం వాడబడేది. నరాషన్స్‌లో ఉంటాయని చెప్పబడిన ప్రత్యేకతల్ని మహనీయ ముహమ్మద్(స) గుణగణాలతో పోల్చిచూద్దాం.

### 1. మధుర భాషి

రుగ్వేదంలో 'నరాషన్స్'ను 'మధుజిహ్వా' అనటం జరిగింది.

**నరాశంస మిహ్‌ప్రియం స్మిన్‌యజ్ఞేఉపహ్వాయె.**

**మధుజిహ్వాం హవిష్కృతం .** *(ఋగ్వేద సంహిత 1/13/3)*

అంటే అతని మాటలో తియ్యదనం ఉంటుంది. తీయగా మాట్లాడటం అనేది అతని వ్యక్తిత్వాన్ని గుర్తించే ఒక ప్రత్యేకత. మహనీయ ముహమ్మద్(స) మధుర భాషి అని, తీయగా, మృదువుగా మాట్లాడటం ఆయన స్వభావమని

అందరికీ తెలుసు.

ఉమ్మె ముఅబద్ 'ఆయనగారి మాట మధురంగానూ, స్పష్టంగానూ ఉండేద'ని తెలుపుతున్నారు. ఎక్కువా కాదు, తక్కువా కాదు. పలుకులు ముత్యాలు రాలుతున్నాయా అన్నట్లుండేవి'

*(ముస్తద్‌రక్‌- హాకిమ్‌- వాల్యూం 3, పేజి.9)*

## 2. అగోచరాల జ్ఞానం కలిగి ఉండటం

'నరాషన్స్'ను అగోచరాల జ్ఞానం కలవాడని తెలుపటం జరిగింది. ఈ జ్ఞానాన్ని కలిగి ఉన్నవారిని 'కవి'అని కూడా పేర్కొనడం జరిగింది. రుగ్వేద సంహితంలో 'నరాషన్స్'ను కవిగా చెప్పటం జరిగింది.

**నరాశంసః సుషూదతీమం యజ్ఞ మదాభ్యః**
**కవిర్హి మధుహస్త్యః** *(ఋుగ్వేద సంహిత 5/5/2)*

మహనీయ ముహమ్మద్‌కు దైవం ఎన్నో అగోచర, అదృశ్య విషయాల జ్ఞానాన్ని ప్రసాదించాడు. ఆయనగారి కాలంలో రోమన్లకు, ఈరానీయులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో, రోమన్లు ఓడిపోతారని ఇంకా సంవత్సరంలోపే, తిరిగి వారు విజేతలవుతారనే భవిష్యవాణి చెప్పారు. క్రీ.శ 657లో 'నైన్వా' యుద్ధంలో రోమన్లు విజయదుందుభిని మోగించారు. దివ్యఖుర్‌ఆన్‌లోని సూరె రూమ్‌లో ఈ విషయమే తెలుపబడింది. దీనితోపాటే సమీప భవిష్యత్తులో దైవప్రవక్తను నిరాకరించే వారిపై, ఆయన అనుయాయులకు విజయం ప్రాప్తమవుతుందని కూడా తెలిపారు.

దైవానికి ఆయన అత్యంత సన్నిహితులు, ప్రీతిపాత్రులు ఇంకా అందరికంటే అధిక దైవపరిజ్ఞానం ఆయనకుండేది. దైవ గుణగణాలు పరిపూర్ణంగా ఎరిగి ఉండటం వలన ఏర్పడే దైవభీతి, దైవభయం కూడా అందరిలోకెల్లా ఆయనకు మెండుగా ఉండేది. ఆయనగారికి దైవం ఎన్నో అగోచర విషయాలను తెలిపాడు. ఆయన ఆ విషయాలను ప్రజలకు తెలిపారు.

ఉదాహరణకు భవిష్యత్తులో సంభవించబోయే విషయాలు, ప్రపంచంలో సంభవించబోయే కలతలు, కల్లోలాలు, ప్రళయానికి సంబంధించిన ఆనవాళ్ళు, ప్రళయ సమయంలోని దృశ్యాలు, స్వర్గనరకాల విశేషాలు, దైవదూతలు, జిన్నాతులు (భూతాలు), వారి కార్యకలాపాలు, శక్తిసామర్థ్యాలు మొదలగువన్నీ అగోచర, అదృశ్య విషయాలే. ఇవన్నీ దైవం ఆయనకు తెలిపాడు. ఆయన ప్రజలకు తెలిపారు. ఈ విషయాలన్నీ కూడా ఖుర్‌ఆన్, హదీస్ గ్రంథాల్లో నేటికీ సురక్షితంగా ఉంటూ వస్తున్నాయి.

ఆయన దైవసందేశహరులు. దైవసందేశాన్ని మానవులకు చేరవేశారు. ఆచార్య రజనీష్ మాటల్లో 'ఆయన, దైవంవరకు చేరే పిల్లనగ్రోవిలాంటి వారు. అందులోని ఊపిరి వేరేవరిదో' (దైవానిది)

## 3. కాంతులీనే సుందర వదనుడు

'నరాషన్స్'ను కాంతులు వెదజల్లే సుందర వదనుడని పేర్కొనడం జరిగింది. ఈ ప్రత్యేకతను ఉల్లేఖిస్తూ రుగ్వేదములో 'స్వర్చీ'అనే పదం వాడబడింది.

నరాశంస ప్రతిధామాన్యంజన తిస్రోదివః ప్రతి మహ్రా స్వర్చీః

*(ఋగ్వేద సంహిత 2/3/2)*

అంటే 'అత్యంతగా ప్రకాశించే లేక కాంతులీనే' అనే అర్థం వస్తుంది. ఈ పదం యొక్క భావార్థమేమిటంటే కాంతులు వెలువడేటంతటి సుందర వదనంగల వ్యక్తి అని. రుగ్వేదంలోనే అతను తన ఘనతతో, మహాత్వంతో ప్రతి ఇంటిని ప్రకాశింపజేస్తాడు. *(ఋగ్వేద సంహిత 2/3/2)* అని వచ్చింది. మహనీయ ముహమ్మద్ ప్రతి ఇంటిలో జ్ఞానదీపికను వెలిగించారు. అజ్ఞానాన్ని పారదోలారు. అజ్ఞాన చీకట్లో తచ్చాడుతున్న మానవాళికి కొత్త వెలుగును ప్రసాదించారు.

రుగ్వేదంలోనూ, సామవేదంలోనూ (అహమిద్ధి...... ఇవాజని) అనటం జరిగింది.

అనగా, 'అహ్మద్ (ముహమ్మద్) తన ప్రభువు నుండి యుక్తితో నిండిన జీవన విధానాన్ని పొందాడు. నేను సూర్యునిలా ప్రకాశిస్తున్నాను.' *(రుగ్వేద సంహితం 10-6-8, సామవేద సంహితం 8-6-2)*

మహనీయ ముహమ్మద్ ఎంత ఆకర్షణీయంగా, ఎంత అందంగా ఉండేవారంటే, ప్రజలు స్వయంగా ఆయన వైపు ఆకర్షితులై వస్తుండేవారు. దీనికి సంబంధించి రెవరెండ్ బాస్వర్త్ స్మిత్ తన ప్రఖ్యాత గ్రంథం 'ముహమ్మద్ అండ్ ముహ్మదనిజ్మ్'లో ఇలా రాశారు, "ముహమ్మద్ గారి వ్యతిరేకులు సైతం ఆయనలోని ఆకర్షణాశక్తి, ఔన్నత్యానికి ప్రభావితులై ఆయన్ను గౌరవించ వివశులైపోయేవారు. అనేక రకాల అడ్డంకులు, వ్యతిరేకతలు ఉన్నప్పటికీ ఆయనగారు ఇంటింటా జ్ఞానదీపాన్ని వెలిగిస్తూ పోయారు."

## 4. పాపాల నుండి శుభ్రపరుచువాడు

రుగ్వేదంలో నరాషన్స్‌ను 'పాపాల నుండి ప్రజల్ని దూరపరిచేవాడు'గా పేర్కొనటం జరిగింది.

నరాశంస వాజినం వాజయన్నిహ క్షయద్వీరం పుషణం సుమ్నైరీమహే
రథం న దుర్గాద్ వసవః సుదానవో విశ్వస్మాన్నో అహంసో నిష్పిపర్తన
*(ఋగ్వేద సంహిత 1/106/4)*

మహనీయ ముహమ్మద్(స) సర్వబోధనలు, హితోపదేశాలు, ఇంకా ఆయనపై అవతరించిన మొత్తం ఖుర్‌ఆన్, మానవాళి పూర్తి జీవితాన్ని పాపాలనుండి, చెడుల నుండి రక్షించే లక్ష్యాన్నే కలిగి ఉన్నా యనేది అందరికి తెలిసిన విషయమే. ఇది సన్మార్గాన్ని చూపే ఒక దర్పణం లాంటిది. దీన్ని చూసి, అనుసరించి, మానవునికి సర్వపాపాల నుండి విముక్తి లభిస్తుంది. అతని ఇహ లోక జీవితమేకాదు, పరలోక జీవితం కూడా సఫలీకృతమవుతుంది. జూదము, మద్యపానం, ఇతర మత్తు పదార్థాల సేవనాన్ని ఇస్లాం నిషేధిస్తుంది. అక్రమార్జనతో ధనాన్ని కూడబెట్టటం, వడ్డీ తీసుకోవటం, ఒకరి హక్కును

కొల్లగొట్టడం ఇలాంటివన్నీ ఇస్లాంలో నిషేధితమైనవే. దౌర్జన్యం, అన్యాయం, అక్రమం, శోషణ లేని పవిత్ర, ప్రశాంత సమాజాన్ని అది నెలకొల్పుతుంది.

మహనీయ ముహమ్మద్(స) ప్రజల్ని పాపాలపట్ల ఎంత ఏవగింపు కలిగించారంటే, పాపాల నుండి బయటపడాలని, పాపాలనుండి శుభ్రపడాలని ఎంతగా ప్రేరేపించారంటే, ఎవరయినా ఒక వ్యక్తితో ఏదైనా పాప సంఘటన జరిగిపోతే, అతనే స్వయంగా వచ్చి తన పాపాన్ని బహిర్గతపరిచి పాపరహితున్ని చేయమని ప్రాధేయపడేవాడు. ఈ పాపంనుండి శుభ్రపడటానికి, తనకు తీవ్రమైన, చివరకు ప్రాణం పోయే ప్రమాదమున్నాసరే, దీన్నుండి విముక్తి పొందాలనే ఆకాంక్ష అతనిలో పరవళ్ళు తొక్కేది. మహనీయ ముహమ్మద్ అతని పరిస్థితిని గమనించి దాన్ని దాటవేయటానికి కూడా ప్రయత్నించారు. దైవంతో క్షమాపణ కోరుకొమ్మని, ఇంకా దైవం అతన్ని ఆ పాపం నుండి విముక్తి ప్రసాదిస్తాడనే విశ్వాసముంచుమని బోధించినా అతను తృప్తిపడలేదు. చివరికి ఈ పాప ప్రక్షాళన కోసం తన ప్రాణాన్ని సైతం ధారపోశాడు. ప్రజల్లో దైవభీతిని, దైవభక్తిని పెంపొందించటంలోనూ, పాపాలపట్ల ప్రజల్లో విరక్తి కలిగించటంలోనూ ఆయనగారు ఎంతగా సఫలీకృతులయ్యారనే దానికి ఇదో నిదర్శనం.

## 5. సతీమణులలో సారూప్యత

'నరాషన్స్'కు పన్నెండు మంది భార్యలుంటారు. అథర్వణ వేదములోని ఏ మంత్రంలోనైతే అతని స్వారీ ఒంటె అయి ఉంటుందని తెలుపటం జరిగిందో, అదే మంత్రం ద్వారా పన్నెండుగురు పత్నుల విషయం కూడా ధృవపడుతుంది. ఆ మంత్రం ఈ విధంగా ఉంది:

ఉష్ట్రాయస్య ప్రవాహిణో వధూమన్తో ద్విర్దశ
వర్ష్మా రథస్యని జిహీడతె దివ ఈషమాణా ఉప స్పృశః

*(అథర్వణవేదము, కుంతాపసూక్తం : 20–127–2)*

అతని సవారిగా రెండు అందమైన ఆడ ఒంటెలుంటాయి. లేక అతను తన పన్నెండుగురు పత్నులతో ఒంటెపై ప్రయాణం చేస్తాడు. అతని గౌరవో న్నత్వం ఎంత ఉన్నత్వానికి చేరి ఉంటుందంటే, అది శీఘ్రగతిన ఆకాశాన్ని ముట్టి, భూమిపై దిగివస్తుంది.

మంత్రంలోని మొదటి భావాన్ని అనగా రెండు అందమైన ఆడ ఒంటె లుంటాయని తీసుకుంటే, ఇది సంపూర్ణంగా మహనీయ ముహమ్మద్(స)కే వర్తిస్తుంది. ఆయనగారి వద్ద ప్రయాణం కోసం రెండు అందమైన ఆడ ఒంటె లుండేవి. ఒకదాని పేరు 'ఖస్వా', రెండవ దాని పేరు 'గసబా'. *(త్రబ్ఖాత్-ఇబ్నె సఅద్-వా-1, పే. 494, 495)*

ఇక మంత్రంలోని రెండవ భాగం అనగా పన్నెండు మంది పత్నులుంటారని తెలిపిన దానికి, ఆయన గారికి సరిగ్గా పన్నెండుగురు సతీమణులున్నారు. వారి పేర్లివి.

1) హజ్రత్ ఖదీజా (రజి), హజ్రత్ సూద (రజి), 3) హజ్రత్ ఆయెషా(రజి) 4) హజ్రత్ హఫ్సా(రజి), 5) హజ్రత్ ఉమ్మె సల్మా(రజి), 6) హజ్రత్ ఉమ్మె హబీబా (రజి), 7) హజ్రత్ జైనబ్ బిన్తె హజష్(రజి), 8) హజ్రత్ జైనబ్ బిన్తె ఖజీమా(రజి), 9) హజ్రత్ జువేరియా(రజి), 10) హజ్రత్ సఫియా (రజి), 11) హజ్రత్ రెహానా (రజి), 12) హజ్రత్ మైమూన (రజి).

*(అల్లామ ఇబ్నె జరీర్ గ్రంథంలో ఈ వరుస క్రమమే ఉంది.)*

ఇక్కడో విషయాన్ని గమనించాల్సి ఉంది. ఏ ధార్మిక వ్యక్తికి కూడా పన్నెండుగురు భార్యలు లేరు.. హిందూ ధార్మిక గ్రంథాల్లో కొందరు మహా పురుషుల వద్ద వందలాది భార్యలుండేవారని మాత్రం పేర్కొనటం జరిగింది. కాని పన్నెండుగురు పత్నులని కాదు.

## 6) ప్రదేశంలో సారూప్యత

ఆధ్వరణ వేదంలోని పైన పేర్కొన్న మంత్రంలో, నరాషన్స్ సవారిగా

ఒంటెను పేర్కొనటం జరిగింది. దీనిద్వారా నరాషన్స్ వ్యక్తిత్వంతో పాటే, అతను ఉద్భవించబోయే ప్రదేశమేది? అనే విషయం కూడా బయటపడుతుంది. ఒంటెను అధిరోహించటమంటే అర్థం, నరాషన్స్ ఏ ప్రదేశంలోనైతే ఉద్భవిస్తాడో, అక్కడ ఒంటెలు పుష్కలంగా ఉంటాయి. సామాన్యంగా ఒంటెలు ఎడారి ప్రదేశంలోనే పుష్కలంగా ఉంటాయి. మహనీయ ముహమ్మద్ (స) అరేబియా ఎడారి ప్రదేశంలో జన్మించారనేది సువిధితం.

## 7. ఇతర పోలికలు లేక సారూప్యతలు

అధర్వణ వేదంలో, ఉపమాన రీతిలో, నరాషన్స్‌కు సంబంధించిన కొన్ని ఆనవాళ్ళను, సూచనల్ని తెలుపటం జరిగింది. కుంతాప సూక్తములో ఇలా ఉంది.

"ఇదం జనా ఉపశ్రుత నరాశం సస్తవిష్యతే

*(అధర్వణవేదము, హిందీభాష్యము పేజి 1401, క్షేమ్ కరన్‌దాస్ త్రివేది).*

"ఓమానవులారా! భక్తిశ్రద్ధలతో వినండి. మానవుల్లో 'నరాషన్స్' అత్యంతగా పొగడబడతాడు.

ఇంకొక మంత్రంలో ఇలా చెప్పటం జరిగింది.

ఏష ఇషాయ మా మహే శతం నిష్కాన్ దశ స్రజః
త్రీణి శతాన్య ర్వతాం సహస్రా దశ గోనామ్

*(అధర్వణ వేదము 20-127-3)*

దైవం 'మామహే' రుషికి, వంద బంగారు నాణాలను ఇస్తాడు, పదివేల గోవులనిస్తాడు, మూడువందల అశ్వాలనిస్తాడు, ఇంకా పది హారములనిస్తాడు.

ఇక్కడ 'మామహే' అంటే ముహమ్మదే. ఈ రెండు పదాల అర్థం ఒక్కటే కాకపోతే ఒకటి సంస్కృతం, రెండవది అరబ్బి. ఆయన గారికి దైవం వంద బంగారు నాణాలను ఇస్తాడంటే దాని భావం. స్వర్ణంలాగా అతి విలువైన, మహోన్నత వ్యక్తిత్వంగల ఆయన వందమంది అనుచరులు. వీరు ఎల్లప్పుడు

దైవప్రవక్తను అంటిపెట్టుకొని ఉండేవారు. వీళ్ళంతా ఇల్లు వాకిళ్ళు విడిచి, దైవప్రవక్త మసీదు దగ్గరలోని ఒక అరుగుపై నివసిస్తుండేవారు. ఆయనిచ్చిన బోధనల్ని మొక్కపోకుండా జ్ఞాపకం పెట్టుకొని ప్రజలకు చేరవేసేవారు. వీరు 'అస్హాబె సుఫ్ఫ'గా పిలువబడతారు. (అరుగుమీద నివసించే అనుచరులు) ధార్మిక బోధనల్ని వీరు ప్రజలకు చేరవేసేవారు, వాటి ప్రచారం చేసేవారు. ఇంకా కంఠస్థం చేసి వాటిని సంరక్షించేవారు కూడాను.

ఇదేవిధంగా పదివేల గోవులంటే, గోవులాంటి శాంతస్వభావం గల పదివేల మంది అనుచరులు. ఇదో ఉపమానం. సామాన్యంగా మనం మంచి మనుషుల్ని గోస్వభావులంటాము. మక్కానగరాన్ని జయించిన రోజు మహనీయ ముహమ్మద్ అనుచరుల సంఖ్య పదివేలు. పదివేలమంది అనుచరులతో కూడిన ఈ సైన్యం, మక్కా జయించిన రోజు ఎవరికీ ఎలాంటి హాని తలపెట్టలేదు, ఎవరి ఇంటిని దోచుకోలేదు, ఎవరినీ కష్టపెట్టలేదు. ఈ కారణంగానే, పదివేల మంది ప్రవక్త అనుచరుల్ని, పదివేల గోవులతో పోల్చటం జరిగింది.

నరాషన్స్‌కు మూడువందల అరబ్బు జాతి అశ్వాలను దైవం ప్రసాదిస్తాడని చెప్పబడింది. ఇది కూడా ఒక ఉపమానం లాంటిదే. అశ్వంలాగా శ్రేష్టమైన, విశ్వసనీయమైన ఇంకా పరాక్రమవంతులైన యోధుల్ను ఇందులో పేర్కొనటం జరిగింది. ఈ మూడువందల పరాక్రమవంతులైన యోధులెవరు? అల్లామ ఇబ్నెజూజి గ్రంథాన్ని అనుసరించి, ఇస్లాంలోని మొట్టమొదటి యుద్ధమైన 'బద్రో' యుద్ధంలో ఈ మూడు వందల మంది అత్యంత వీరోచితంగా పోరాడి, దాదాపు వేయిమంది సంఖ్యగల శత్రుసేనల్ని చిత్తుగా ఓడించిన దైవప్రవక్త అనుచరులే ఈ మూడు వందల మంది.

ఇక 'నరాషన్స్'కు పది కంఠమాలలు ప్రసాదింపబడతాయని చెప్పబడింది. ఈ సూచనలన్నీ ఉపమానం రీతిలో వచ్చాయనేది మరిచిపోకూడదు. కంఠహారం అనేది విలువైనది, శోభనిచ్చేది. హృదయానికి అత్యంత సమీపంలో ఉండేది. మహనీయ ముహమ్మద్(స) పదిమంది అంతరంగిక లేక

ప్రియాతిప్రియమైన అనుచరులుండేవారు. వీరు దైవప్రవక్త(స)పై తమ ప్రాణాలను సైతం అర్పించడానికి సతతం సంసిద్ధంగా ఉండేవారు. కంఠహారంలాగా వీరు ఎల్లప్పుడు దైవప్రవక్త(స)ను వెన్నంటి ఉండేవారు. ఇస్లామీయ చరిత్రలో వీరు 'అశ్రయె ముబష్షిర' (పదిమంది శుభవార్త పొందినవారు) అనే పేరుతో ప్రఖ్యాతిగాంచారు. వీరికి ఈ ప్రపంచంలోనే, స్వర్గవాసులనే శుభవార్త అందింది. వారి పేర్లు ఇవి.

1. హజ్రత్ అబూబకర్ (రజి) 2. హజ్రత్ ఉమర్ (రజి) 3. హజ్రత్ ఉస్మాన్ (రజి) 4. హజ్రత్ అలీ (రజి) 5. హజ్రత్ తల్హా (రజి) 6. హజ్రత్ సఅద్ బిన్ వఖాస్ (రజి) 7. హజ్రత్ సయీద్ బిన్ జైద్ (రజి) 8. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) 9. హజ్రత్ అబూ ఉబేదా బిన్ జిరాహ్ (రజి) 10. హజ్రత్ జుబేర్(రజి).

అధర్వణ వేదంలోని ఒక మంత్రంలో ఇలా చెప్పటం జరిగింది.

**ఇదం జనా ఉపశ్రుత నరాశం సస్తవిష్యతే**
**షష్టిం సహస్రానవతిం చకౌరుమ్ ఆ రుశమేషు దజ్మహే**

*(అధర్వణ వేదం, కాండం–20, సూక్తము– 127, మంత్రం–1)*

"ప్రజలారా! శ్రద్ధగా వినండి! నరాషన్స్ అత్యంతగా పొగడబడతాడు. అరవై వేల తొంబై మంది శత్రువుల నుండి ఈ వలస వెళ్ళినవానిని, శాంతిని వ్యాపింపజేసే వానిని మేము రక్షణలోకి తీసుకుంటాము."

ఈ మంత్రంలో వచ్చిన విషయాలను కాస్త విపులీకరించి, అవి ఏవిధంగా మహనీయ ముహమ్మద్‌కు వర్తిస్తాయో పరిశీలిద్దాం.

'నరాషన్స్' అత్యంతగా ప్రశంసించబడతాడు. నరాషన్స్‌కు మారుపేరే ముహమ్మద్ అని ఇంతకుముందే నిరూపించాము. ఇక ప్రశంసించబడటం గురించి. మహనీయ ముహమ్మద్ ఎంతగా పొగడబడ్డారో, ఎంతగా ప్రశంసించబడ్డారో ఊహించనలవిగాని విషయం. ఆయన గారిని ప్రశంసిస్తూ, ఆయనగారి సుశీల జీవిత చరిత్రపై రాయబడిన గ్రంథాలు, పుస్తకాలు ఎన్ని

ఉన్నాయో లెక్కించనలవి కాదు. ముస్లింలను విడిచిపెట్టండి. ఇతర మతాలకు చెందిన ముస్లిమేతర సోదరులు ఆయనగారిని ప్రశంసిస్తూ, పొగడుతూ ఎంతగా రాశారంటే, స్వయంగా తమ ధార్మిక పురుషుల, ప్రవక్తల గురించి రాసింది, అందులో ఏ చిన్నభాగం కూడా కాదు. శ్లోకంలోని మిగిలిన మూడు అంశాలు 1. వలసవెళ్ళినవాడు 2. శాంతిని వ్యాపింపజేసేవాడు 3. అరువై వేల తొంబై మంది శత్రువుల మధ్య అతన్ని సంరక్షిస్తాం.

ఈ మంత్రంలోని రెండవ పాదంలో 'నరాషన్స్'ను 'కోరం' అని పిలువటం జరిగింది. కోరం అనే పదానికి రెండర్థాలున్నాయి. ఒకటి వలసవెళ్ళినవాడు (కాందిశీకుడు) రెండవది శాంతి ధ్వజవాహకుడు లేక శాంతిని స్థాపించువాడు. ఈ పదానికి మీరు ఏ అర్థం ఇచ్చిన అది సంపూర్ణంగా మహనీయ ముహమ్మద్(స)కే వర్తిస్తుంది. ఆయనగారు మక్కా నుండి మదీనా పట్టణానికి వలసవెళ్ళారు. ఇది ప్రవక్తల చరిత్రలోనే ప్రఖ్యాతిగాంచిన విషయం.

ఇక ఆయనగారే నిస్సందేహంగా శాంతిధ్వజవాహకులు లేక శాంతిని స్థాపించినవారు. అదేవిధంగానంటే ఆయన ఉద్భవనకాలంలో, ఎప్పుడైతే ఆయన మదీనాకు వలసవెళ్ళారో, అక్కడ ఓస్, మరియు ఖజ్రజ్ తెగల మధ్య వంద సంవత్సరాల నుండి సుదీర్ఘ యుద్ధాలు జరుగుతూ వస్తున్నాయి. తూర్పు అరబ్బుదేశంలో 'బకర్', 'తగ్లుబ్' అనే వర్గాలమధ్య నలభై సంవత్సరాల నుండి యుద్ధం జరుగుతూ వస్తున్నది. అందులో ఇరుపక్షాలకు చెందిన డెబ్బైవేల మంది హతులయ్యారు. అరబ్బు మధ్యభాగంలో 'అబస్', 'జెబాన్' తెగల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. యెమన్ దేశానికి చెందిన యూదు పరిపాలకుడు, నజరాన్ ప్రాంత క్రైస్తవుల్ని సజీవంగా దహనం చేశాడు. ప్రతీకారంగా ఇతిథోపియా క్రైస్తవులు యెమన్‌ను ఆక్రమించి చాలా బీభత్సం చేశారు. అంతేకాక, 'కాబా' ప్రతిష్టాలయాన్ని నేలమట్టం చేయడానికి సంకల్పించగా దైవాగ్రహానికి గురై నశించిపోయారు. ఇది గమనించిన పర్షియన్లు, యెమన్‌పై దండెత్తి వచ్చారు. క్లుప్తంగా చెప్పాలంటే ఆయన

ఉద్భవనకాలంలో నలువైపులా యుద్ధ మేఘాలు కమ్ముకొని ఉన్నాయి. వివిధ తెగల వారు తమ తమ స్థావరాల్లో దాక్కుని ఉన్నారు. అయినా సురక్షితంగా లేరు. తమ ప్రాంతం వదిలి బయటికి వస్తే, మృత్యువును ఆహ్వానించినట్లే. కేవలం ధార్మికంగా నిషేదితమైన నాలుగు నెలలు మాత్రమే వారికి ఊరట కలిగించేవి. ఈ నాలుగు నెలల కాలంలోనే వారు తమతమ స్థావరాలనుండి బయటికి వచ్చి, కొనుగోల్లు, ఇతర దైనందిన కార్యక్రమాలు నెరవేర్చుకొనేవారు. అయితే ఈ చిరుకాలంలో కూడా యుద్ధం జరుగకుండా ఆపటం వారికి గగనమైపోయేది. నిషేదిత నెలల్ని వెనుకాముందుకు లాగి, యుద్ధానికి సిద్ధపడేవారు.

ఇలాంటి భయానక వాతావరణంలో ఆయనగారి సందేశం ప్రారంభ మయింది. వ్యతిరేకులు ఆయనతో కూడా ఈ హింసాత్మక పద్ధతిలోనే వ్యవహరించసాగారు. కాని ఆయన వేరొక రీతిలో వారికి సమాధానమిచ్చారు. ఫలితంగా సర్వ అరబ్బు దేశం, కేవలం ఎనిమిది సంవత్సరాల స్వల్పకాలంలోనే శాంతిసామరస్యాలతో అలరారసాగింది. ఎవరయితే, నలబై, నలభై, వంద, వంద సంవత్సరాల పర్యంతం పోరాడుతూ వచ్చారో, అలాంటివారే నిజసోదరు లుగా మారిపోవటమేకాదు, తన సోదరుని కోసం, తన ప్రాణం అర్పించటం తన అదృష్టంగా భావించేంత స్థితికి ఎదిగారు. ఎక్కడైతే వర్తక బిడారాలు త్రోవ గుండా నడుస్తూనే, పట్టపగలే దోచుకొని, నాశనం కావించబడేటివో, అక్కడ ఒంటరిగా ఉన్న ఒక స్త్రీ వందలాది మైళ్ళు ప్రయాణించినా, ఆమె వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఎవరికీ లేకపోయింది.

క్లుప్తంగా చెప్పాలంటే ప్రవక్తల పూర్తి చరిత్రలో ఇంతటి శాంతి, సామరస్యాలను నెలకొల్పిన ఘనత మహనీయ ముహమ్మద్(స)కు తప్ప వేరెవరికీ దక్కలేదు.

ఈ మంత్రంలోని చివరి పాదంలో, దైవం, ఆయన్ను అరవై వేల తొంబై మంది శత్రువుల నుంచి కాపాడతాడని చెప్పటం జరిగింది.

(ఇందులో శత్రువుల సంఖ్యను అత్యంత సూక్ష్మంగా పేర్కొనటం జరిగింది. అందుకని ఇది అత్యంత మహోన్నతమైన, మహాద్భుతం గొలిపే భవిష్యవాణి. చేతిలో కత్తిబూని దైవప్రవక్త(స)ను తుదముట్టించటానికి కదన రంగంలోకి దిగిన మగవారే శత్రువులుగా పరిగణించబడతారు. లేదా ఎవరయితే రహస్యంగా ఆయన్ను హతమార్చటానికి కుట్ర పన్నారో, వారు శత్రువులనబడతారు. వారితోనే ఆయనగారికి ప్రాణాపాయముండేది. అందుకని ఇలాంటి వారితోనే ఆయనకు రక్షణ అవసరముండేది. ఆశ్చర్యంతో వినండి. ఇలాంటి వారి సంఖ్య ఖచ్చితంగా అరువై వేల తొంబయ్యే. ఖురేష్ వర్గం, వారి ఒప్పందీకులైన బనూగఫ్తాన్, ఇంకా వారి అనుయాయులు మొత్తం కలిసి పదివేల మంది యోధులున్నారు. ఇదే విధంగా యూదులకు చెందిన పదివేల మంది యోధులున్నారు. ఖైబర్ యుద్ధంలో వీరంతా కలిసి పోరాడారు. ఆ తరువాత వేర్వేరు సమయాల్లో చిన్నచిన్న వర్గాల రూపంలో దండెత్తి వచ్చారు. ఇక రోమన్లు, ఎవరయితే మదీనాపై విరుచుకుపడి సర్వ నాశనం చేద్దామని బయలుదేరారో, వీరినే ఎదుర్కోవటానికి మహనీయ ముహమ్మద్ 'తుబూక్' ప్రాంతం వరకు వెళ్ళారు. అయితే ఈ రోమన్లు తప్పించుకుపోయారు లేదా పారిపోయారు. వారి సంఖ్య నలుబదివేలుంది. ఈ విధంగా ఈ సైన్యాలన్నీ కలిసి, అరవై వేలకు చేరుకుంటాయి. కపటులు, ఎవరయితే కుంటిసాకులు చెప్పి తుబూక్ యుద్ధం నుండి తప్పించుకున్నారో వారి సంఖ్య ఎనభై ఉంటుంది. వీరుకాక, ఈ కపటుల్లోనే ఎవరయితే తబూక్ వరకు వెళ్ళారో, వారిసంఖ్య పన్నెండు లేక పదమూడుంటుంది. వీరే తిరుగు ప్రయాణంలో దైవప్రవక్తను హతమార్చటానికి ప్లాను వేసుకున్నారు. కాని సఫలం కాలేకపోయారు. వారిలో ఇద్దరు లేక ముగ్గురు సందిగ్ధంలో పడిపోయారు. చివరికి వారు దైవంతో క్షమాపణ వేడుకున్నారు. అందులోని పదిమంది మాత్రం తమ కపటత్వంపై స్థిరంగా ఉన్నారు. అందుకని ఈ కపటుల సంఖ్య, పైన పేర్కొన్న ఎనభై మరియు ఈ పదిమంది మొత్తం కలిసి

తొంభైకి చేరుకుంటుంది. ఈవిధంగా ఆయన్ను హతమార్చటానికి నిశ్చయించుకున్న శత్రువుల సంఖ్య సరిగ్గా అరవై వేల తొంభైకి చేరుకుంటుంది. వీరి బారినుండే దైవం ఆయన్ను రక్షించాడు. – అనువాదకుడు)

రుగ్వేదంలోని ఒక మంత్రంలో కూడా 'మామహే' రుషి పదివేల అనుచరుల గురించి పేర్కొనటం జరిగింది. మంత్రం ఇలా ఉంది.

అనస్వన్తా సత్పతిర్ మామహే మే గావా చేతిష్ఠో అసురోమ ఘోనః
త్రైవృష్ణో అగ్నే దశభిః సహస్రైర్ వైశ్వానర త్ర్యరుణ శ్చికేత

*(ఋగ్వేదం – మండలం 5–సూక్తం 27– మంత్రం 1)*

*"సత్యసందుడు, అత్యంత దూరాలోచన, బుద్ధికుశలత, వివేకం గలవాడు, శక్తిమంతుడు, దాత అయిన మామహే రుషి నాతో మాట్లాడి నాకు గౌరవాన్ని ప్రసాదించాడు. సర్వశక్తి సంపన్నుడు, సర్వ సుగుణాల రాశి, విశ్వానికంతటికి కారుణ్యమూర్తి. పదివేల మంది అనుచరులతో ప్రఖ్యాతిగాంచాడు."*

'మామహే' అనే పదం 'మా' మరియు 'మహే' అనే పదాల కలయిక వల్ల ఏర్పడింది. 'మా' అనే పదం తన తరువాత రాబోయే పదం యొక్క భావపు ఉన్నత్యాన్ని, గౌరవాన్ని, ఆధిక్యతను తెలుపుతుంది. ఇక 'మహే'కి అర్థం అధికంగా పొగడబడ్డ, లేక ప్రశంసించబడ్డ అని వస్తుంది. ఇక పూర్తి పదమయిన మామహేకు అర్థం ఏం వస్తుందంటే, ఎవరయితే అత్యధికంగా పొగడబడ్డాడో, లేక ప్రశంసించబడ్డాడో అని. అరబ్బీ పదమైన ముహమ్మద్ అచ్చం ఇదే అర్థాన్నిస్తుంది. ఈ రెండు పదాల్లో ఒకటి సంస్కృతం, ఇంకొకటి అరబ్బి అనే వ్యత్యాసం తప్ప ఇంకేమీలేదు. అందుకని మామహే రుషి అంటే మహనీయ ముహమ్మద్(స) మాత్రమే. డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు కూడా 'మామహే' రుషిని, మహనీయ ముహమ్మద్(స) అనే అంగీకరించారు.

# 3. పురాణాల దృష్టాంతములు

## 1. భవిష్యపురాణం మరియు మహనీయ ముహమ్మద్(స)

వేదాల్లోనేకాక పురాణాల్లో కూడా మహనీయ ముహమ్మద్(స) కార్యాచరణ రంగం ఎడారి ప్రాంతంలో ఉంటుందని పేర్కొనటం జరిగింది. 'వేరొక దేశంలో ఒక ఆచార్యుడు తన మిత్రులతో వస్తాడు. ఆయన పేరు 'మహామద్' అయి ఉంటుంది. ఆయన ఎడారి ప్రాంతంలో వస్తారు.

ఏతన్ మిన్నన్తరే మ్లేచ్ఛ ఆచార్యేణ సమన్వితః
మహామద ఇతిఖ్యాతః శిష్య శాఖా సమన్వితః

*(భవిష్య పురాణం: పర్వం-3, ఖండం-3; అధ్యాయం-3; శ్లోకం-5)*

ఈ అధ్యాయంలోని శ్లోకం 6,7,8లో కూడా మహనీయ ముహమ్మద్ (స) గురించి చెప్పబడింది. ఆయనగారి జన్మస్థలమేగాక ఇతర ప్రత్యేకతలు కూడా కల్కి అవతారంతో సారూప్యత కలిగి ఉన్నాయి. ఈ విషయాలు కల్కి పురాణంలో ఇక ముందు అధ్యాయాల్లో రాబోతున్నాయి.

భవిష్య పురాణంలో అనేక ప్రవక్తల (దైవసందేశహరుల) జీవిత విశేషాలు వచ్చాయని తెలుపటం సమంజసమనుకుంటాము. అదేవిధంగా ఇస్లామీయ ధర్మంపై కూడా ఒక విస్తృతమైన అధ్యాయం ఉంది. ఈ పురాణంలో మహనీయ ముహమ్మద్(స)కు సంబంధించిన విషయాలు నిర్ధారితంగా పేర్కొనటం జరిగింది. మహామద్ ఆచార్య అనే పదం 'ముహమ్మద్'కు సారూప్యతను తెలుపటమే కాక, దైవప్రవక్త(స)ను గుర్తించ టానికి సంబంధించిన విషయాలు కూడా వాస్తవాలకు అద్దం పట్టినట్లుగా ఉన్నాయి. వీటిలో ఏమాత్రం అపార్థానికి ఆస్కారం లేదు. భవిష్య పురాణాన్ని అనుసరించి శాలివాహన (శాతవాహన) వంశానికి చెందిన భోజరాజు అనేక ప్రాంతాల్ని జయిస్తూ సముద్రం ఆవల (అరబ్బు)కు చేరుకుంటాడు. ఈ సందర్భంలోనే (ఉన్నత వర్గానికి చెందిన) ఆచార్యుడు, మహామద్ (ముహ

మ్మద్(స) పేరుగల ప్రఖ్యాత ఆచార్యున్ని శిష్యుల సమూహంలో కనుగొంటాడు. (భవిష్య పురాణం: ప్రతిసర్గ్ పర్వం–3; అధ్యాయం–3; ఖండము–3; కలియుగ ఇతిహాస సముచ్ఛయము)

భవిష్యపురాణంలో ఇలా చెప్పబడింది.

లింగచ్ఛేది శిఖాహీనః శ్మశ్రుధారిస దూషకః
ఉచ్ఛలాపీ సర్వభక్షీ భవిష్యతి జనోమమ – 25

వినాకౌలంచేశవస్తేషాం భక్ష్యామతామమ
ముసలైనైవ సంస్కారః కుశైరివ భవిష్యతి – 26

తస్మాన్ ముసలవంతో హీజాతయో ధర్మదూషకా
ఇతి పైశాచ ధర్మశ్చ భవిష్యతి మయాకృతః – 27

*(భవిష్య పురాణం: పర్వం–3; ఖండము–3; అధ్యాయం–1, శ్లోకము 25, 26, 27)*

ఈ శ్లోకాల భావార్థం ఇలా ఉంది.

"వారు చర్మ సంస్కారం చేసికొని ఉంటారు. తలపై శిఖముండదు. వారికి గడ్డం ఉంటుంది. ఉచ్ఛ స్వరంలో ఆలాపన చేస్తారు. (అనగా అజాన్ పిలుపునిస్తారు). శాఖాహారులు, మాంసాహరులు (రెండూ) అయి ఉంటారు. అయితే వారు వచనం (అనగా మంత్రం జపించనిదే) ఏ పశువు వారికి భుజించే యోగ్యముగా ఉండదు. (అంటే వారు 'హలాల్' చేసిన మాంసం మాత్రమే తింటారు) ఈ ప్రకారం, మా విశ్వాసాల్ని అనుసరించి, మా అనుయాయుల సంస్కారము ముస్లిం (విధేయుల)ల సంస్కారమై ఉంటుంది. వీరి ద్వారానే ముసల్వంత్ అనగా నిష్ఠగలవారి ధర్మం వ్యాపిస్తుంది. ఈవిధంగా నేను చెప్తున్నందువల్ల పిశాచ ధర్మం అంతమవుతుంది."

భవిష్య పురాణంలో చెప్పబడిన పై విషయాలు ఎంత స్పష్టంగా ఉన్నా

యంటే, మహనీయ ముహమ్మద్(స)పై సంపూర్ణంగ సరితూగుతాయి. అంతేకాక ఆయనగారే అంతిమ ఋషి (ప్రవక్త) అనే గుర్తింపును కూడా తేటతెల్లం చేస్తాయి. ఇస్లాం అవతరణ జరిగిన తరువాత ఈ పురాణాల రచన జరిగిందనే అనుమానం కూడా లేదు. ఎందుకంటే వేదాలు, ఇంకా ఇలాంటి కొన్ని పురాణాలు ఇస్లాం అవతరణకు ఎంతో ముందు నుండే ఉంటూ వస్తున్నాయి.

## 2. సంగ్రామ పురాణపు భవిష్యవాణి

సంగ్రామ పురాణం, పురాణాల్లో లెక్కించబడుతుంది. ఈ పురాణంలో కూడా దేవుని అంతిమ సందేశహరుడు, దైవప్రవక్త ముహమ్మద్(స) రాకకు సంబంధించిన భవిష్యవాణి లభిస్తుంది. పండిత్ ధర్మవీర్ ఉపాధ్యాయ్ గారు తన ప్రఖ్యాత గ్రంథం 'అంతిమ్ ఈశ్వర్‌దూత్'లో ఇలా రాశారు. (ఈ పుస్తకం నేషనల్ ప్రింటింగ్ ప్రెస్, దరియాగంజ్, న్యూఢిల్లీ నుండి మొట్టమొదటగా 1927లో ప్రచురించబడింది.)

"కాగ్‌భు సుండి మరియు గరుడు ఇద్దరూ దీర్ఘకాలం వరకు శ్రీరామచంద్రుని సేవలో గడిపారు. వీరిద్దరూ ఆయన ఉపదేశాలను వినడమే కాక, వాటిని ప్రజలకు విన్పించేవారు. ఈ ఉపదేశాల గురించి శ్రీ తులసీదాస్‌జీ 'సంగ్రామ పురాణం' అనువాదంలో పేర్కొన్నారు. అందులో శంకర్‌జీ తన కుమారుడు షణ్ముఖునికి రాబోయే ధర్మం, అవతారం (ప్రవక్త, దైవ సందేశ హరుని) గురించిన భవిష్యవాణి చెప్పారు. దాని అనువాదం పద్యరూపంలో ఇలా ఉంది.

యహాఁ న పక్షపాత్ కఛు రాఖహూఁ
వేద్, పురాణ్, సంత్ మత్ భాఖహూఁ
సంవత్ విక్రమ్ దొవూ అనంఢ్గా
మహాకోక్ నస్ చతుర్ పతంఢ్గా

రాజ్‌నీతి భవ్ ప్రీతి దిఖావై
ఆపన్ మత్ సబ్‌కా సమ్‌ఝావై
సురన్ చతుసుదర్ సత్‌చారీ
తిన్‌కో వంశ్ భయో అతి భారి
తబ్‌తక్ సుందర్ మద్దికోయా
బినా మహామద్ పార్ న హోయా
తబ్‌సే మానహూా జంతు భిఖారి
సమస్థ్ నామ్ యహీ వ్రత్‌ధారి
హర్ సుందర్ నిర్మాణ్ న హోయి
తులసీ వచన్ సత్య సచ్ హోయి

*(సంగ్రామ పురాణం, స్కందము-12, కాండము-6, పద్యానువాదము గోస్వామి తులసీదాస్)*

పండిట్ ధర్మ్‌వీర్ ఉపాధ్యాయ్ గారు దాని అనువాదమిలా చేశారు. "(తులసీదాస్‌జీ ఇలా అంటున్నారు) 'నేనిక్కడ ఏ రకమైన పక్షపాతం వహించ కుండా సంతులు, వేదాలు, పురాణాల అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నాను. ఏడవ విక్రమార్క శకములో నాలుగు సూర్యుల ప్రకాశంతో అతను జన్మిస్తాడు. పరిపాలింటచంలో పరిస్థితులననుసరించి ప్రేమతోను, కఠినంగాను ఆయన తన ధర్మాన్ని అందరికీ తెలియపరుస్తాడు. ఆయన వెంట నలుగురు దేవతలు (ప్రత్యేక సహచరులు) ఉంటారు. వారి సహాయంతో ఆయన్ను విశ్వసించేవారి సంఖ్య అత్యధికమై పోతుంది. ఎప్పటివరకైతే సుందరవాణి (ఖుర్‌ఆన్) భువిపై ఉంటుందో, (అది) మరియు మహామద్ (ముహమ్మద్(స)) లేనిదే, మోక్షం లభించదు. మానవులు, భిక్షకులు, క్రిమికీటకాదులు, పశువులు ఈ వ్రతధారి పేరు విన్నంతనే ఈశ్వరభక్తులైపోతారు. ఆ తరువాత అతనిలాంటి వాడెవ్వడూ జన్మించబోడు (అనగా ఇంకే ప్రవక్త రాడు) తనమాట సత్యంగా సిద్ధమవుతుం దని (నిరూపితమవుతుందని) తులసీదాస్‌జీ అంటున్నారు.

పైన బ్రాకెట్లలో రాయబడిన వాక్యాలు వివరణ కోసం ఇవ్వబడ్డాయి. ఇక్కడ ఇంకో విషయాన్ని వివరించటం సమంజసమనుకుంటాము. సంగ్రామ పురాణాన్ని ఆధునిక పురాణాల్లో లెక్కించినప్పటికీ, దాని మూలం, లేక ఆధారం మాత్రం ప్రాచీన ధార్మికగ్రంథాలే అయి ఉన్నాయి. ఏవిధంగానైతే ఇతర పురాణాలు, గ్రంథాలు, లేక ధార్మిక ఆలోచనల ఆధారంగా మహనీయ ముహమ్మద్(స) రాకను గురించిన కబురందించబడిందో ఇదీ అంతే. అందుకని పురాణాలు ఆధునికమైనవైనా, ప్రాచీనమైనవైనా, సంబంధిత సత్యం వివరణలో అవరోధం ఏర్పడదు.

# 4. కల్కి అవతారవం-మహనీయ ముహమ్మద్(స)

సంస్కృతభాషలో గొప్ప విద్వాంసుడైన డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు తన ఒక పరిశోధనాత్మక వ్యాసంలో మహనీయ ముహమ్మద్(స)ను కల్కి అవతారంగా పేర్కొన్నారు. కల్కి అవతారం, మహనీయ ముహమ్మద్(స) ప్రత్యేకతల, గుణగణాల తులనాత్మక అధ్యయనం చేసిన తరువాత, కలికి అవతరించాడని, ఆయనే మహనీయ ముహమ్మద్ అని నిరూపించారు. ఈ పరిశోధనాత్మక గ్రంథంలోని 'ముందు మాట'లో ఆయనిలా రాస్తున్నారు.

'వైజ్ఞానిక పరమైన ఆటంబాంబుల ద్వారా ఏ వినాశనమైతే సంభవమో, ధార్మిక ఐకమత్య భావనలు దానికి సరైన విరుగుడుగా ఉపకరిస్తాయి. నీటిలో ఉండి మొసళ్ళతో వైరం సమంజసం కాదు, అందుకోసమనే, ధార్మిక ఐకమత్యానికి పునాదిలాంటి ఈ పరిశోధన జరిపాను. జాతీయ సమైక్యతను కాంక్షించే వారినుండి ఈ పరిశోధనాత్మక, సైద్ధాంతిక వ్యాసంపై ఎలాంటి ఆక్షేపణ ఉండబోదు. సంకుచిత మనస్తత్వం, కూపస్త మండూకం లాంటి భావనలు కలిగిన వారికి ఆక్షేపణ ఉండొచ్చు. అయితే వారు బావి నుండి బయటికి వచ్చి, ప్రపంచాన్ని కలియతిరిగితే బావినే ప్రపంచమనుకుంటున్నా మనే వారి తప్పు అభిప్రాయం దూరమైపోతుంది.... ఈ పరిశోధనాత్మక గ్రంథాన్ని అధ్యయనం చేస్తే భారతీయ సమాజంలోనే కాదు, మొత్తం ప్రపంచంలో ఐకమత్య తరంగాలు ప్రవహిస్తాయి. ఇంకా ధర్మంపేరుతో సాగుతున్న కొట్లాటలు సమసిపోతాయి." ఈ పరిశోధనాత్మక వ్యాసంలోని ముఖ్య విషయాలు, ఇంకా ఇతర ఆధారాల ద్వారా ఈ విషయానికి సంబంధిం చిన సమాచారాన్ని మీముందుం చుతున్నాం.

## 1. అవతారానికి అర్థం

'అవ్‌తార్' అనే శబ్దంలోని మొదటి రూపమైన 'అవ్'తో 'తృ' అనే ధాతువుతోని, 'ధతృ' ప్రత్యయము కలువటం వలన 'అవతార్' అనే శబ్దం

ఏర్పడింది. అవ్+తృ+ధతృ= అవతార్. దీని అర్థం భూమిపైకి రావటం. ఈశ్వరుని అవతారం అంటే అర్థం 'అందరికీ సందేశాన్ని చేరవేసే మహాత్ముడు భూమిపై జన్మించటం. ఇక కల్కి అవతారాన్ని, ఈశ్వరుని యొక్కచివరి అవతారంగా పేర్కొనటం జరిగింది 'ఈశ్వరుని యొక్క అవతారం'లో 'యొక్క' అనే పదం సంబంధాన్ని తెలిపే పదం. ఈ విధంగా ఈశ్వరునితో సంబంధ మున్న వ్యక్తి యొక్క రాక అని అర్థం వస్తుంది. ఈశ్వరునితో సంబంధం ఎవరి కుంటుంది? ఆయన భక్తుడే అందరిలోకెల్లా సమీప సంబంధం కలిగినవాడై ఉంటాడు. రుగ్వేదంలో ఇలాంటి వ్యక్తిని 'కీరి' అనటం జరిగింది. హిందీ భాషలో 'కీరి' అనే పదానికి అర్థం 'దైవానికి స్తోత్రం చేసేవాడు' అని వస్తుంది. ఈ అర్థాన్నిచ్చే పదమే అరబ్బీ భాషలోకి వచ్చేసరికి 'అహ్మద్'అనబడుతుంది. అయితే దేవుని స్తోత్రం చేసే వ్యక్తి 'కీరి' లేక 'అహ్మద్' ఒకే వ్యక్తి కాకూడదనే ముంది? ప్రతి దేశం, ప్రతి కాలం కోసం వేర్వేరు అవతారాలు (ప్రవక్తలు) వచ్చారు. ఒకే ప్రవక్త లేక అవతారంతో సర్వప్రపంచ సాఫల్యం సాధ్యం కాదు కనుక. ప్రతి ప్రాంతంలో ప్రవక్తలు పంపబడినట్లు ఖుర్ఆన్ పేర్కొంటున్నది. అయితే చివరి అవతారం లేక ప్రవక్త, ప్రత్యేకత వేరుగా ఉంది. ఆయన ఏదో ఒక ప్రాంతం కొరకుకాక, సర్వ విశ్వం కోసం పంపబడ్డారు.

ప్రజలు ఎప్పుడైతే నిజధర్మాన్ని వదిలి, అధర్మాన్ని అవలంభిస్తారో, లేక నిజధర్మంలో తమ ఐహికవాంఛల కోసం చేర్పులు- మార్పులు చేస్తారో, అప్పుడు వారిని తిరిగి సన్మార్గం వైపుకు మరల్చటానికి దైవం తన ప్రవక్తల్ని లేక అవతారాల్ని లేదా సందేశహరుల్ని పంపిస్తాడు.

## 2. చివరి అవతారం రాకకు సంబంధించిన చిహ్నాలు, సూచనలు

ప్రపంచంలో నలువైపులా క్రూరత్వం వ్యాపించిపోయినప్పుడు, హింసా దౌర్జన్యాలు, అల్లకల్లోలాలు, అరాచకత్వాలు ప్రబలిపోయినప్పుడు, చెట్లు

పుష్పించి, ఫలించకపోవడం, పుష్పించి, ఫలించినా అతితక్కువ పంటలు పండటం, పరుల్ని సంహరించి వారి వద్దనున్న వాటిని దోచుకోవటం, పాపలు పుట్టగానే భూమిలో పాతిపెట్టడం, ఏకేశ్వరున్ని విడిచి అనేక దేవీదేవతల్ని పూజించటం లేక ఆరాధించటం, చెట్లుచేమల్ని, బండల్ని దైవంగా తలంచే సాంప్రదాయం ప్రబలటం, పుణ్యమనే తెరవెనుక పాపకార్యాలు జరగటం, అసమానతలు మొదలుగాగల రుగ్మతలు సమాజంలో, ప్రపంచంలో నలువైపులా వ్యాపించిపోయిన క్షోభభరితమైన, సంక్లిష్ట సమయంలో కల్కి అవతరిస్తాడని పేర్కొనటం జరిగింది. ఇలాంటి అంధకారబంధురమైన వాతావరణంలోనే మహనీయ ముహమ్మద్(స) పంపబడ్డారు.

ఏడవ శతాబ్దపు ఆరంభంలో, ఇరానీ (పర్షియన్), రోమన్ సామ్రాజ్యాలు ఎంత హీనస్థితికి చేరుకున్నాయంటే, ముందెన్నడూ అవి ఈ స్థితికి దిగజారి ఉండలేదు. బాజంటైన్ సామ్రాజ్య పతనం వల్ల ప్రభుత్వ వ్యవస్థ సర్వం చిన్నాభిన్నమైపోయింది. క్రైస్తవ పాదరీల ఆకృత్యాలు మరియు దౌర్జన్యాల వల్ల క్రైస్తవంలో క్షీణత వచ్చేసింది. పరస్పరం కలతలు, కొట్లాటల వల్ల, పరిస్థితి అతలాకుతలమైపోయింది. ఇలాంటి వాతావరణంలో మహనీయ ముహమ్మద్(స) పంపబడ్డారు. ఇస్లామీయ ధర్మం, రోమన్ సామ్రాజ్య ఘర్షణల నుండి దూరప్రాంతంలో ఉద్భవించింది. "ఈ ధర్మం ఒక పెనుతుఫానులా సర్వప్రపంచంలో వ్యాపించిపోతుందని, తన త్రోవలో వచ్చిన అనేక సామ్రాజ్యాల్ని, పరిపాలకుల్ని, ఆచార వ్యవహారాల్ని, గాలి మట్టిని, దూళిని తన్నుకు పోయినట్లు తన్నుకుపోతుందని దీని అదృష్టంలో లిఖించబడింది." (Aplology for Mohammad, Geofrey Hibbins, p-2) ఇదే రకంగా జార్జ్ సేల్, ఖుర్ఆన్ ఆంగ్లానువాద పీఠికలో ఇలా రాశారు. "చర్చీల పాదరీలు, ధర్మాన్ని ముక్కలు ముక్కలుగా తెంచేశారు. శాంతి, ప్రేమ, మంచితనం, మర్యాదలు కరువైపోయాయి. వారు నిజమైన ధర్మాన్ని విస్మరించారు. ధర్మానికి సంబంధించి తమకు తోచిన ఆలోచనల్ని ధార్మికపరమైనవిగా భావించి, పరస్పరం

వైరాన్ని పెంపొందించుకున్నారు. ఈ భువి మీదనే, రోమన్ చర్చీల్లో అనేక మూఢాచారాలు, ధార్మిక రూపంలో అంగీకరించబడసాగాయి. అంతేకాక, అత్యంత నిర్లజ్జతో విగ్రహారాధన జరగసాగింది." (Translation of the Quran by George sale, Preface, page 25,26) దీనిఫలంగా ఒకే దైవానికి బదులుగా, ముగ్గురు దేవుళ్ళైపోయారు. ఇంకా మేరీ మాతను దేవుని తల్లిగా భావించసాగారు. ఇలాంటి అజ్ఞాన వాతావరణంలో దైవం తన అంతిమ ప్రవక్తను (సందేహహరున్ని) పంపించాడు. (The History of struggle between Science and Religion. By William Draper) (Kalki Avatar Aur Muhammad Saheb' - Dr. Vedprakash Upadhya; Noted from Siratun Nabi, Vol.IV, Page 227)

రెండవ గమనించదగ్గ విషయం ఏమిటంటే, యుద్ధాల్లో ఖడ్గాలు ఉపయోగించబడుతున్నప్పుడు, అశ్వాలు (గుర్రాలు) స్వారీ కోసం వాడబడు తున్నప్పుడు, ఈ చివరి అవతారం (ప్రవక్త) ఉద్భవిస్తాడు. భాగవత పురాణంలో ఇలా వచ్చింది.

అశ్వమాశుగమారుహ్యా దేవదత్తం జగత్పతిః
అసినాసాధు దమన మష్టైశ్వర్య గుణాన్వితః

*(భాగవత పురాణం 12వ స్కందం, 2వ అధ్యాయం 19వ శ్లోకం)*

అనగా "దేవతల ద్వారా ప్రసాదించబడిన శీఘ్రగతి కలిగిన అశ్వాన్ని అధిరోహించి, అష్టదైవిక గుణాలు, ప్రత్యేకతలు కలిగిన ప్రపంచ యజమాని (నాయకుడు) ఖడ్గంతో దుష్టుల మదాన్ని అణిచివేస్తాడు." ఖడ్గాలు, అశ్వాల కాలమైతే ప్రస్తుతం సమాప్తమైపోయింది. నేటికీ దాదాపు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం, ఖడ్గాలు, గుర్రాలు ఉపయోగించబడేవి. ఆ తరువాత దాదాపు వంద సంవత్సరాలు గడిచిన పిదప, సోడా, బొగ్గును కలిపి తుపాకీ మందును కనుగొన్నారు. ప్రస్తుత కాలంలోనైతే, ఖడ్గాలు, అశ్వాల స్థానాన్ని ట్యాంకులు, క్షిపణులు మొదలగునవి ఆక్రమించాయి.

## 3. కల్కికి అవతరించే స్థానం లేక ప్రదేశం

కలికి అవతరించే ప్రదేశం 'శంబల్' గ్రామం అనే విషయాన్ని కల్కి పురాణంలోనూ, భాగవత పురాణంలోను పేర్కొనటం జరిగింది. 'శంబల్' అనేది ఒక గ్రామం పేరా లేక ఆ స్థానపు ప్రత్యేకత/ గుణమా అనేది ముందు నిర్ణయం జరగాలి. డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారిని అనుసరించి 'శంబల్' అనేది ఒక ఊరిపేరు కాదు, ఒకవేళ అదొక గ్రామం పేరేగనుక అయిఉంటే, దాని నైసర్గిక స్వరూపం కూడా సూచించబడేది. భారతదేశాన్నంత గాలించి 'శంబల్' పేరుగల గ్రామాన్ని వెదికి పట్టుకున్నా కూడా నేటికి దాదాపు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం, మానవుల విముక్తి ప్రదాత అయిన ఏ వ్యక్తి జన్మించి ఉండలేదు. అంతేకాదు, చివరి అవతారమంటే పిల్లల ఆటకాదు, చివరి అవతారమైతే జన్మించాడు, కాని సమాజంలో ఏమాత్రం మార్పు రాలేదు. ఇదెలా సంభవం? అందుకని 'శంబల్' అనే పదాన్ని దాని 'గుణం'గా పరిగణించి దాన్ని నిర్ధారించటం అత్యంతావసరము.

1. 'శంబల్' అనే శబ్దం 'శాం' (శాంతింపజేయటం) అనే ధాతువు ద్వారా ఉనికిలోకి వచ్చింది. అంటే అర్థం ఏ స్థానంలోనైతే శాంతి లభిస్తుందో అని.

2) వృ ధాతువులో సమ్ పూర్వ పదముతో అప్ ప్రత్యయము కలయిక వల్ల 'సంవర్' అనే పదం పుట్టుకొచ్చింది. 'బ', 'వ' లోను మరియు 'ర' 'ల' లోనూ బేధం పాటించకపోవటం వల్లను, అంటే ఒక అక్షరపు స్థానంలో వేరొక అక్షరం ఉపయోగింపబడే నియమం ప్రకారం 'శంబల్' అనే పదం ఉనికిలోకి వచ్చింది. దీనిఅర్థం 'ఏదైతే తనవైపు ప్రజల్ని లాగుతుందో, లేక దేనిద్వారానైతే ఒకరి ఎంపిక జరుగుతుందో'అని వస్తుంది.

3) 'శంవర్' అనే పదము నిఘంటువు (1-12-88) ప్రకారం 'నీటి' కొరకు వాడబడే పదాల్లో వస్తుంది. 'ర' మరియు 'ల'లో బేధం పాటించకపోయే సిద్ధాంత క్రమం, 'శంబల్' అనే పదానికి అర్థం 'నీటికి సమీపంలోని ప్రదేశము'

(కల్కి అవతార్ మరియు ముహమ్మద్ సాహెబ్, పేజి–30, పండిత్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్)

దీనిప్రకారం నీటికి సమీపంలోని ప్రదేశము మరియు అది అత్యంత ఆకర్షితమైన ప్రదేశం ఇంకా అది శాంతిని, ప్రశాంతతను సమకూర్చు ప్రదేశం. అదే శంబల్ అనబడుతుంది. అవతారం (ప్రవక్త) ఉద్భవించిన ప్రదేశం పవిత్రంగా భావించబడుతుంది. 'శంబల్' శబ్దార్థం శాంతి స్థానం లేక శాంతిని ప్రసాదించే స్థానం. మక్కా నగరాన్ని అరబ్బీభాషలో 'దారుల్ అమన్' అని పిలుస్తారు. దీని అర్థం 'శాంతి గృహం' అని వస్తుంది. మక్కానగరం మహనీయ ముహమ్మద్ జన్మస్థలమేకాక, కార్యాచరణ స్థలమై కూడా ఉంది.

## 4) జన్మతేదీ

కల్కి పురాణంలో చివరి అవతారం జననం గురించి కూడా పేర్కొనటం జరిగింది. ఈ పురాణంలోని రెండవ అధ్యాయం, 15వ నెంబర్ శ్లోకములో ఇలా వచ్చింది.

**ద్వాదశ్యాం శుక్లపక్షస్య, మాధవే మాసి మాధవమ్**
**జాతో దదృశతుః పుత్రం పితరౌ హృష్టమానసౌ**

"అతని జననం వల్ల దుఃఖపీడిత మానవాళికి కళ్యాణం జరుగుతుంది. అతని జననం మధుమాసపు శుక్లపక్షమి మరియు వసంత రుతువులోని చాంద్రమాసపు పన్నెండవతేదీన అవుతుంది."

ఇంకొక శ్లోకంలో కల్కి, శంబల్ గ్రామంలోని విష్ణువేశ్ పేరుగల పురోహితుని ఇంట్లో జన్మిస్తాడని వచ్చింది.

**శంభల గ్రామముఖ్యస్య బ్రాహ్మణస్య మహాత్మనః**
**భవనే విష్ణుయశసః కల్కిప్రాదుర్భవిష్యతి।**

*(భాగవతపురాణం; 12వ స్కందము, అధ్యాయం–2, శ్లోకము–18)*

మహనీయ ముహమ్మద్ చాంద్రమాసపు రబీయుల్ అవ్వల్ నెల పన్నెండవ తేదీన జన్మించారు. రబీయుల్ అవ్వల్ అంటే అర్థం సంతోషదాయక మైన వసంత రుతువు. ఆయనగారు 'మక్కా'లో జన్మించారు. విష్ణువేశ్ అనేది కల్కి పితామహుని పేరు. మహనీయ ముహమ్మద్(స) తండ్రి గారి పేరు అబ్దుల్లా. విష్ణు అనేది దైవనామాల్లో ఒకటి. ఇక యష్ అంటే దాసుడు, బానిస. ఈ విధంగా దాని అర్థం దైవబానిస, లేక దైవదాసుడు అని వస్తుంది. అబ్దుల్లా అనే దానికి అర్థం కూడా ఇదే. అబ్ద్ అనగా దాసుడు, బానిస, భక్తుడు. ఇక అల్లాహ్ అనేది దైవనామమని తెలిసిన విషయమే. అబ్దుల్లా అంటే దైవ దాసుడు, దైవ భక్తుడు, దైవబానిస.

ఇక కల్కి తల్లిపేరు సోమతి (సోంవతి) అని వచ్చింది. దీని అర్థం శాంతి, ఆలోచనా తత్పరతల గుణం కలిగింది. మహనీయ ముహమ్మద్(స) తల్లిగారి పేరు ఆమీనా. దీనిఅర్థం శాంతిని ప్రసాదించునది. శాంతి ప్రదాయిని.

## 5. చివరి అవతారం (ప్రవక్త) యొక్క ప్రత్యేకతలు

కల్కి లో ఉంటాయనబడే ప్రత్యేకతలు, మహనీయ ముహమ్మద్(స) జీవితంలో మనకు కనబడతాయి. ఈ రెండింటి తులనాత్మక అధ్యయన వివరాలు మీకు సమర్పిస్తున్నాము.

### 1) అశ్వరోహి మరియు ఖడ్గదారి

భాగవత పురాణంలో కల్కి అవతారం అశ్వాన్ని అధిరోహిస్తాడని, ఖడ్గాన్ని ధరిస్తాడని తెలుపటం జరిగిందని ఇంతకుముందే తెలిపి ఉన్నాము. అత్యంత శీఘ్రగతి కలిగిన అశ్వం, అతని స్వారీ (ఆరోహణము) అయి ఉంటుంది. దీన్ని దేవతలు అతనికి ప్రసాదిస్తారు. ఖడ్గంతో అతను దుష్టుల్ని తుదముట్టిస్తాడు. అంటే అశ్వాన్ని అధిరోహించి, ఖడ్గంతో దుష్టుల్ని సంహ రిస్తాడు. మహనీయ ముహమ్మద్(స)కు కూడా దైవదూతలు ఒక అశ్వాన్ని సమర్పించారు. దానిపేరు 'బురాఖ్' దీన్ని అధిరోహించి ఈ అంతిమ ప్రవక్త

ఒకరోజు రాత్రి భూమ్యాకాశాల్ని చుట్టివచ్చారు. ఇస్లామీయ చరిత్రలో ఇది 'మేరాజ్ యాత్ర'గా ప్రఖ్యాతిగాంచింది. ఆరోజు రాత్రి ఆయనకు దైవంతో నేరుగా సంభాషించే మహాభాగ్యం లభించింది. అంతేకాక ఆయనకు బైతుల్ మఖ్దిస్ (జెరూసలెం) యాత్ర కూడా చేయించటం జరిగింది. (ఈ సంఘటన అన్ని ఇస్లామీయ చరిత్ర గ్రంథాల్లోనూ, ప్రవక్త మహనీయుల జీవిత చరిత్రపై వ్రాసిన అన్ని గ్రంథాల్లోనూ పేర్కొనబడింది).

మహనీయ ముహమ్మద్(స)కు అశ్వాలు ప్రీతిపాత్రమైనవి. ఆయన వద్ద ఏడుఅశ్వాలుండేవి. "మహనీయ ముహమ్మద్(స) అశ్వాన్ని అధిరోహించి, మెడలో కత్తిని వేలాడుతుండగా నేను చూశానని" హజ్రత్ అనస్ రజి ఉల్లేఖించారు. (బుఖారి షరీఫ్) ఆయనగారి వద్ద వంశపారంపర్యంగా లభించిన తొమ్మిది ఖడ్గాలుండేవి. జుల్ఫికర్ పేరుగలదొకటి, ఖల్ఇయా పేరుతో ఇంకొక ఖడ్గముండేది.

## 2) దుష్టుల్ని అణిచివేయటం

కల్కి అవతారం ముఖ్య ప్రత్యేకతల్లో ఒకటేమిటంటే, అతను దుష్టుల్నే అణిచివేస్తాడు.(భాగవత పురాణము12-2-19) ధార్మిక ప్రచారంలోను, దుష్టులు, దౌర్జన్యకారుల్ని ఓడించుటలోను సహాయమందించటానికి దేవతలు కూడా ఆకాశం నుండి దిగివస్తారు.

యాత యూయం భువం దేవాః స్వాంశావతరణే రతాః

*(కల్కిపురాణం, అధ్యాయం-2, శ్లోకము-7)*

మహనీయ ముహమ్మద్(స) దుష్టుల్ని అణిచివేశారు. ఆయనగారు దొంగల్ని, దోపిడీదారుల్ని, సామాజిక శత్రువుల్ని సంస్కరించి, మానవత్వపు గుణపాఠాన్ని గరిపారు. వారికి సత్య, సన్మార్గాన్ని చూపించారు. ఆయనగారు ఇలాంటి అనాగరికుల్ని సంస్కరించి సుశిక్షితులుగా, నాగరికులుగా మార్చి సక్రమంగా జీవించే పద్ధతిని చూపారు. స్త్రీలకు వారి హక్కును ఇప్పించారు.

ఏకేశ్వరునితో పాటుగా కల్పించుకున్న సర్వ దైవభాగస్వాములను ఖండించారు. ఒకే దైవానికి సాటి కల్పించే చర్యను నిరసించి పారద్రోలారు. తాను తెచ్చిన ఇస్లామీయ ధర్మం కొత్త ధర్మమేమీ కాదని, ఇది ప్రాచీన కాలం నుండి, ఆది నుండి వస్తున్న నిజధర్మమేనని ప్రబోధించారు. దుష్టుల్ని అణిచివేయటంలో ఆయనకు దైవదూతల సహాయం లభించింది. దివ్యఖుర్ఆన్‌లో దైవం ఇలా అంటున్నాడు.

> 'బద్ర్ సంగ్రామంలో అల్లాహ్ మీకు సహాయం చేశాడు కదా! యదార్థానికి అప్పుడు మీరు చాలా బలహీనంగా ఉన్నారు. కనుక అల్లాహ్ పట్ల కృతఘ్నతకు దూరంగా ఉండండి. తద్వారా ఇప్పుడైనా మీరు కృతజ్ఞులవుతారని ఆశ. ప్రవక్తా! నీవు విశ్వాసులతో ఇలా అన్న సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకో. అల్లాహ్ మూడువేల మంది దూతలను దింపి మీకు సహాయం చెయ్యటం మీకు సరిపోదా?' '0మీరు సహనం చూపితే, ఆచరణలో అల్లాహ్‌కు భయపడితే ఐదువేల మంది దూతలతో మీకు సహాయం చేస్తాడు. *(ఆలిఇమ్రాన్- **123-125**)*

ఖుర్ఆన్‌లోని అహ్‌జాబ్ సూరాలో కూడా మహనీయ ముహమ్మద్(స) దైవసహాయం అందిన విషయాన్ని పేర్కొనటం జరిగింది. ఈ సూరాలోని 9వ నెంబర్ ఆయతులో ఇలా ఉంది.

> **"విశ్వసించిన జనులారా! అల్లాహ్ మీకు (ఈ మధ్యనే) చేసిన ఉపకారాన్ని జ్ఞాపకం తెచ్చుకోండి. సైన్యాలు మీపైకి దండెత్తి వచ్చినప్పుడు, మేము వాటి మీదకు ఒక పెనుగాలిని పంపించాము, మీకు కానరాని సైన్యాలను పంపాము. మీరు ఆ సమయంలో చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు." (అహ్‌జాబ్-9)**

ఈవిధంగా దుష్టుల్ని అణచటంలో మహనీయ ముహమ్మద్(స) సహాయార్థం, దైవం తన దూతల్ని, తన సైన్యాల్ని పంపించాడు.

## 3. జగద్పతి (విశ్వరక్షకుడు)

పతి అనే శబ్దం, 'పా' (అంటే పోషించటం, సంరక్షించటం) అనే ధాతువుతో 'ఉతి' అనే ప్రత్యయము కలయిక వల్ల ఏర్పడింది. పా+ ఉతి= పతి ఇక జగత్ అంటే అర్థం ప్రపంచం. అందుకని జగద్పతి అంటే అర్థం ప్రపంచాన్ని సంరక్షించేవాడు. భాగవత పురాణంలో చివరి అవతారమైన కల్కిని 'జగద్పతి' అనటం కూడా జరిగింది. (భాగవతపురాణం, పన్నెండవ స్కందము, రెండవ అధ్యాయం, 19వ శ్లోకము).

మహనీయ ముహమ్మద్(స) నిస్సందేహంగా జగద్పతియే. దీనికి నిదర్శనం ఏమిటంటే క్షీణదశకు చేరిన సమాజాన్ని నాశనం కాకుండా ఆయన కాపాడగలిగారు. దాన్ని సంరక్షించారు. దానికి సన్మార్గాన్ని చూపించారు.

సంస్కృత నిఘంటువులో ప్రవీణుడైన వామన్ శివరామ్ ఆప్టేగారు 'పతి' అనే శబ్దానికి అర్థం 'నాయకత్వం వహించేవాడు' అని కూడా తెలిపారు. (చూడండి సంస్కృత్-హిందీ కోశము, పేజీ. 568, మోతిలాల్ బనారసిదాస్ పబ్లిషర్స్ ఎడిషన్- 1989) ఈవిధంగా జగద్పతికి అర్థం "ప్రపంచానికి నాయకత్వం వహించేవాడు' అని వస్తుంది. మహనీయ ముహమ్మద్ ఏ ఇస్లామీయ ధర్మాన్ని తీసుకొని వచ్చారో, నిజానికి అది మానవుని ప్రారంభ కాలంనుండే ఉనికిలో ఉంది. అయితే మహనీయ ముహమ్మద్(స) ద్వారా దీనికి పరిపూర్ణత, ఆధిక్యత లభించింది. ఖుర్‌ఆన్‌లో దైవం ఇలా ఉపదేశించాడు. "ఈనాడు నేను మీ ధర్మాన్ని మీ కొరకు పరిపూర్ణం చేశాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. మీకొరకు ఇస్లామ్‌ను మీ ధర్మంగా అంగీకరించాను. (మాయిదా- 3)

దైవప్రవక్త (స) ప్రపంచంలో సత్యాన్ని విజేతగా చేశారు. దాన్ని వ్యాపింపజేశారు. తాము సత్యాన్ని అవలంభించటం, అనుసరించటమేకాదు, ప్రజల వరకు ఈ సత్యసందేశాన్ని చేరవేయాలని ఆయన ప్రజల్ని ప్రేరేపించారు. ఆయన ద్వారా సత్కార్యాలు, మంచి విషయాలు వృద్ధిచెందాయి. సుగుణాలు,

సుకర్మలు ఇంకా నైతికాల పరిపూర్ణత జరిగింది. ఒక హదీసులో ఆయన(స) గారు ఇలా చెప్పారు.

'దైవం, నైతికాల పరిపూర్ణత కోసం నన్ను పంపించాడు' (షరహ్ సున్నహ్)

ఆయనగారు విశ్వప్రజలందరి కోసం దైవసందేశాన్ని తీసుకొని వచ్చారు. ఖుర్ఆన్‌లో ఇలా వచ్చింది.

"ముహమ్మద్! ఇలా ప్రకటించు : మానవులారా! నేను మీ అందరి వైపునకు వచ్చిన అల్లాహ్ సందేశహరుణ్ణి. (సూరె ఆరాఫ్: 158)

ఖుర్ఆన్‌లోనే ఇంకొక చోట ఇలా చెప్పబడింది.

"ఎనలేని శుభాలవాడు (సత్యాసత్యాలను విడదీసే) ఈ గీటురాయిని తన దాసునిపై అవతరింపజేశాడు. సకల విశ్వవాసులకు హెచ్చరిక చేసేదిగా ఉండేందుకు. (అల్ ఫుర్కాన్-1)

## 4. నలుగురు సోదరుల సహకారం పొందినవాడు

కల్కి పురాణాన్ని అనుసరించి, నలుగురు సోదరుల సహాయంతో కల్కి కలిని (షైతాన్‌ను) ఎదుర్కొంటాడు.

చతుర్భిర్భ్రాతృభిర్దేవ కలిక్షయం *(కల్కి పురాణం అధ్యాయం-2, శ్లోకం-5)*

మహనీయ ముహమ్మద్(స) కూడా నలుగురు సహచరుల సహకారంతో దుష్టున్ని (షైతాన్)ను నాశనం చేశారు. ఈ నలుగురు సహచరుల్ని ఆయన తన ధార్మిక సోదరులుగా కూడా సంబోధించారు. ఈ నలుగురు సహచరుల పేర్లివి : 1) అబూబకర్ (రజి) 2. ఉమర్ (రజి) 3. ఉస్మాన్ (రజి), 4. అలీ (రజి).

## 5. అంతిమ అవతారము

'కల్కి'ని అంతిమ యుగానికి, అంతిమ అవతారంగా పేర్కొనటం

జరిగింది. (భాగవత పురాణములోని 24 అవతారాల పరంపరలో కల్కి చిట్టచివరి అవతారము. – భాగవత పురాణము, మొదటి స్కందము, 3వ అధ్యాయం, 25వ శ్లోకము). మహనీయ ముహమ్మద్(స) కూడా తాను అంతిమ దైవప్రవక్తనని, అంతిమ దైవ సందేశహరున్నని ప్రకటించారు.

'కల్కి' అనే పదానికి అర్థం 'వాచస్పత్యం', 'శబ్ద కల్పతరువు'లో దానిమ్మ పండు తినేవాడు గాను, పాపాలను కడిగేవాడుగాను పేర్కొనబడింది. మహనీయ ముహమ్మద్(స) కూడా దానిమ్మపండును, ఖర్జూరపు పండ్లను ఇష్టంగా తినేవారు. ఇంకా ప్రాచీనకాలం నుండి వస్తున్న షిర్క్ (అనగా దైవంతో వేరొకరిని సాటి కల్పించటం లేక బహుదైవారాధన), దైవతిరస్కారం (నాస్తికత్వం) లాంటి పాపాలను ఆయన కడిగివేశారు. (కల్కి అవతారం మరియు ముహమ్మద్ సాహెబ్ పేజి-41)

## 6. హితోపదేశం- ఉత్తర దిశవైపు వెళ్ళటం

'కల్కి' జన్మించిన తరువాత కొండవైపుకు వెళ్తాడు. మరియు పరశురాం జీ ద్వారా జ్ఞానాన్ని అర్జిస్తాడు. తరువాత ఉత్తరంవైపుకు వెళ్ళి తిరిగి వస్తాడు. మహనీయ ముహమ్మద్(స) కూడా జన్మించిన కొంతకాలం తరువాత కొండల వైపుకు వెళ్ళారు. అక్కడ ఆయన జిబ్రయీల్(అలై) అనే దైవదూత ద్వారా దైవజ్ఞానాన్ని పొందారు. ఆ తరువాత కొన్ని రోజులకు ఆయన ఉత్తర దిశలో ఉన్న మదీనా వెళ్ళారు. అక్కడి నుండి తిరిగి దక్షిణానికి మరలి, తన పూర్వ స్థానాన్ని (అనగా మక్కా)ను జయించుకున్నారు. పురాణాల్లో 'కల్కి' గురించి ఈ విధంగా కూడా తెలుపటం జరిగింది.

## 7. అష్టైశ్వర్య గుణాలతో శోభాన్వితుడు

భాగవత పురాణం, పన్నెండవ స్కందము రెండవ అధ్యాయంలోకల్కి అవతారాన్ని 'అష్టైశ్వర్య గుణాన్వితః' అంటే ఎనిమిది దైవిక గుణాలతో శోభాన్వి

తునిగా పేర్కొనటం జరిగింది. ఈ ఎనిమిది దైవిక గుణాలు మహాభారతంలో కూడా ఉల్లేఖించబడినాయి.

> అష్టైగుణాః పురుషం దీప్యంతి ప్రజ్ఞా చ కౌలంచ దమ శృతం చ
> పరాక్రమశ్చ బహుభాషితా చ, దానం యథాశక్తి కృతజ్ఞతా చ
> (మహాభారతం)

ఈ ఎనిమిది గుణాలు ఏమిటో క్రింద పేర్కొనబడ్డాయి.

1. అతను మహాజ్ఞాని అయి ఉంటాడు.
2. అతను ఉన్నత వంశానికి చెందినవాడై ఉంటాడు.
3. అతను ఆత్మనిగ్రహం కలిగినవాడై ఉంటాడు.
4. అతను శృతిజ్ఞానం (దైవవాణి) పొందినవాడై ఉంటాడు.
5. అతను పరాక్రమవంతుడై ఉంటాడు.
6. అతను అల్పభాషి లేక మితభాషి అయిఉంటాడు.
7. అతను దాత అయి ఉంటాడు.
8. అతను కృతజ్ఞుడై ఉంటాడు.

ఇకిప్పుడు ఈ గుణాలను, మహనీయ ముహమ్మద్(స) గుణగణాలతో, జీవితచరిత్రతో వరుసక్రమంగా తులనము చేసిచూద్దాం.ః

1) మహనీయ ముహమ్మద్(స) జ్ఞానానికి సంబంధించి అత్యున్నత శిఖరాన్ని అధిరోహించి ఉన్నారు. ఆ స్థాయికి ఇంకెవరూ వెళ్ళి ఉండలేదు. ఆయన భూత, భవిష్యత్ కాలాలకు సంబంధించిన అనేక విషయాలను తెలిపారు. పరిస్థితులు, పరిశోధనల్ని ఎదుర్కొన్న తరువాత అవన్నీ సంపూర్ణంగా సత్యమని నిరూపితమయ్యాయి.

రోమన్లు మొదట ఓడిపోతారని, ఆ తరువాత గెలుస్తారనే భవిష్యవాణిని మహనీయ ముహమ్మద్(స) తెలిపి ఉన్నారని ఇంతకుముందే పేర్కొన్నాము. ఆయన దూరదృష్టికి, సూక్ష్మగ్రాహ్యతకు సంబంధించిన అనేక దృష్టాంతా

లున్నాయి. ఈ శ్లోకంలో ప్రజ్ఞ అనే పదం వాడబడింది. ప్రజ్ఞా అంటే అత్యధిక జ్ఞానాన్ని, అగోచర విషయాల జ్ఞానాన్ని పొంది, ఇతరులకు అందించటం. భూమ్యాకాశాలు, నక్షత్రాలు, స్వర్గనరకాలు, దైవదూతలు, దైవ ఉనికి, దైవ గుణగణాలు, ఆత్మ, జిన్నాతులు (భూతాలు) మానవులు, దైవానుగ్రహం, దైవక్రోదానికి గురయిన జాతులు, భవిష్యత్తులో విశ్వంలో సంభవించబోయే ముఖ్య సంఘటనలు, మహ్‌ది (అలై) ఉద్భవనం, దజ్జాల్ బయల్పడటం, ఏసుక్రీస్తు తిరిగి రావటం, దజ్జాల్ సంహారం, యాజూజ్ మాజూజ్‌లు బయల్పడటం, ప్రళయ చిహ్నాలు, ప్రళయానికి ముందు ప్రపంచంలో సంభవించే అనర్థాలు, ప్రళయ సన్నివేశాలు ఇత్యాది అనేక అగోచర విషయాల్ని దైవం ఆయనకు తెలిపాడు, ఆయన తన అనుచర గణానికి ప్రజలకు తెలిపారు. అందుకని ఆయనకు ఒసంగబడ్డ జ్ఞానం మహాసాగరం లాంటిది. అందులో ఆయనకెవ్వరూ సాటిరారు. ఖుర్ఆన్, హదీస్‌లు ఇలాంటి జ్ఞానంతో నిండిఉన్నాయి.

2) మహనీయ ముహమ్మద్(స) అరబ్బు దేశమంతటిలో గౌరవమర్యాద లతో చూడబడే,మక్కాలోని కాబా ప్రతిష్టాలయానికి ప్రాచీనకాలం నుండి పురోహితులుగా వస్తున్న ఖురేష్ వర్గంలోని 'బనూహాషిం' కుటుంబంలో క్రీ.శ. 571లో జన్మించారు. అందుకని ఆయన వంశ ఔన్నత్యంలో ఎలాంటి శంకలేదు.

3. మహనీయ ముహమ్మద్(స) ఆత్మనిగ్రహంలోను, మనోవాంఛల్ని కట్టడిలో ఉంచటంలోను, దైవప్రసాదిత శక్తిసామర్థ్యాలు కలిగి ఉండేవారు. సమాజమంతటిలో చెడు, అశ్లీలం వ్యాపించి ఉన్నా, వాటి వైపు ఆయన (స) కన్నెత్తి కూడా చూడలేదు. ఆయన్ను అత్యంతగా కష్టపెట్టడం, బాధించడం జరిగింది. అలాటి శత్రువులపై ఆధిక్యం లభించినప్పుడు, వారు పరాజితులై తన ముందుకు వచ్చినప్పుడు, వారందరినీ క్షమించి వదిలేశారు. ఆయన నిర్మలత, సశ్చీలత, పవిత్రతల ఉన్నత శిఖరాల్ని అధిరోహించి ఉన్నారు. తన

అనుచరులకూ ఆయన (స) ఇదే బోధనలిచ్చారు. ఆయనిలా అంటుండేవారు." ఇతరుల్ని ఓడించినవాడు పహిల్వాన్ కాదు, కోపంలో ఉన్నప్పుడు ఆత్మ నిగ్రహాన్ని ప్రదర్శించినవాడే నిజమైన యోధుడు" (బుఖారి -హదీసు నెం. 6474, ఫతహుల్ బారి -11జ314). ఆయన (స) ఇంకిలా అన్నారు. "రెండుదవడల మరియు రెండు తొడల మధ్యన ఉండే వాటి (అంటే నోరు మరియు మర్మాంగముల) గ్యారంటీ ఎవరైతే ఇస్తాడో, నేనతనికి స్వర్గపు గ్యారంటీనిస్తాను." (బుఖారి హదీసు నెం. 6114, ఫతహుల్‌బారీ - 10/535). ఆయనగారు గర్వం, అహంకారం, ఆత్మస్తుతి ఇంకా ప్రదర్శనాబుద్ధికి ఎంతో దూరంగా ఉండేవారు. ఆత్మసంతృప్తి కలవారు, ప్రశాంతులు, దయామయులు, ఇంకా దాత కూడాను. (Modesty and kindliness, patience, self deanial and riveted the affectious of all around him' Life of Mohammad. Page. 525, By Sir W. Muir)

4) మహనీయ ముహమ్మద్(స) శృతిజ్ఞానం కూడా కలిగి ఉండే వారు. 'శృతి'కు అర్థం దైవం ద్వారా లేక రుషుల ద్వారా వినబడినది. ఆయన దైవ ప్రవక్త అని, దైవదూత అయిన హజ్రత్ జిబ్రయీల్ (అలై) ఆయనకు దైవవాణిని, చేరవేసేవారనేది సర్వవిధితం. దివ్యఖుర్‌ఆన్ సర్వం ఈ దైవవాణి ద్వారానే అవతరించిందనే విషయం జగమెరిగిన సత్యం. లేన్‌పోల్ తన గ్రంథం 'Introduction: Speeches of Mohammad'లో (మహనీయ) ముహమ్మద్(స)గారికి దైవదూత ద్వారా దైవవాణి పంపబడటం అనేది నిస్సందేహంగా సత్యమైనది'అని రాశారు. సర్ విలియం మోయెర్ కూడా ఆయన దైవసందేశహరుడు, దైవప్రతినిధి' అని రాశారు. ('He was now the servant, the prophet, the Vicegerent of God'. Life of Mohammad By. sir w. Muir.)

5. పరాక్రమమనేది అష్టైశ్వర్య గుణాల్లో ఐదవ గుణం. మహనీయ ముహమ్మద్ అత్యంత పరాక్రమశాలి కూడాను. ఆయన ధైర్యసాహసాలు,

పరాక్రమానికి సంబంధించిన ఒక సంఘటనను డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు ఇలా పేర్కొన్నారు.

ఒకసారి ఒక పర్వత గుహలో, ఖురేష్ వర్గంతో ప్రసిద్ధిగాంచిన 'రుకానా' అనే పహిల్వాన్ ఒంటరిగా తారసపడ్డారు. 'నీవు దైవానికి భయపడక పోవటానికి, దైవాన్ని విశ్వసించకపోవటానికి కారణమేమిటని' మహనీయ ముహమ్మద్ రుకానాను అడిగారు. దానికతను సత్యాన్ని స్పష్టపరిచే దృష్టాంతం కావాలని కోరాడు. దానిపై మహాప్రవక్త 'నీవు గొప్ప వీరునివి, యోధునివి కదా! కుస్తీలో (మల్లయుద్ధంలో) నేనొకవేళ నిన్ను ఓడిస్తే, సత్యాన్ని విశ్వసిస్తావా?' అని అడిగారు. దానికి అతను సరేనని సమాధానమిచ్చాడు. మహనీయ ముహమ్మద్(స) మల్లయుద్ధంలో అతన్ని ఓడించారు. అల్లామా ఖాజీ సల్మాన్ మంసూర్‌పూజీ గారు మహాప్రవక్త జీవిత చరిత్రపై రాసిన తన గ్రంథం 'రహ్మతుల్ లిల్ ఆలమీన్'లో 'షిఫా' అనే గ్రంథపు 64వ పుటను ఉల్లేఖిస్తూ, ఆయనగారు 'రుకానా'ను మూడుసార్లు ఓడించారని, అయినా అతను దైవాన్ని, దైవప్రవక్తను విశ్వసించలేదని పేర్కొన్నారు.

6) ఎనిమిది గుణాల్లోని ఆరవ గుణం లేక ప్రత్యేకత అల్పభాషి లేక మితభాషి. దైవప్రవక్త బహు తక్కువగా మాట్లాడేవారు. అత్యధికంగా మౌనం వహించేవారు. తన అనుచరుల్ని కూడా తక్కువగా మాట్లాడాలని హితబోధ చేసేవారు. ఆయనిలా అనేవారు "ఒక మనిషిలోని ఇస్లాం శ్రేష్ఠత ఏమిటంటే అతను తక్కువగా మాట్లాడాలి." (ముస్నద్ అహ్మద్– 1/201). కాని ఎప్పుడైతే ఆయన మాట్లాడేవారో, అది అత్యంత ప్రభావపూరితంగా ఉండి, ప్రజలు దాన్ని మరిచేవారు కాదు. (Introduction : The speeches of Mohammad by Lanepole- Page. 24)

7) దయ చూపటం, దానమివ్వటం, దాతృత్వం మహాపురుషుల లక్షణాల్లో ఒక ప్రముఖ లక్షణం. మహనీయ ముహమ్మద్ దానమివ్వటంలో ఎప్పుడూ వెనుకాడలేదు. ఈ కారణంగానే ఆయన ఇంటివద్ద ఎప్పుడూ

బీదవారు గుమిగూడి ఉండేవారు. ఆయన ఇంటినుండి ఎప్పుడూ, ఎవ్వరూ నిరాశతో వెనుదిరగలేదు. ఆయన వద్దకు ఏదొచ్చినా వెంటనే పంచేసేవారు. ఇంకా ఇలా అనేవారు. 'ఒకవేళ ఉహద్ పర్వతం అంత బంగారం నా దగ్గరికొచ్చినా, మూడు రాత్రులు గడవకముందే (నా దగ్గరేమీ ఉండకుండా) పంచేస్తాను. కేవలం అప్పు తీర్చటానికి కావలసిన దీనారం తప్ప" (బుఖారి, హదీస్ నెం. 1408, 6444, 7228 మున్నగునవి)

8) మహనీయ ముహమ్మద్(స)లో కృతజ్ఞతాభావం కూడా మిక్కుటంగానే ఉండేది. ఎవరైనా ఏ చిన్న ఉపకారం చేసినా, ఆయన మరిచేవారు కాదు. అన్సార్లను ఉద్దేశించి ఆయన చెప్పిన మాటలు, ఆయనలో ఉండబడిన కృతజ్ఞతాభావాన్ని ప్రస్ఫుటం చేస్తాయి. (అసహ్ ఉస్ సియర్- పేజీ. 343)

ఈ విధంగా మహనీయ ముహమ్మద్(స) అష్టైశ్వర్య గుణాల సమ్మేళనం అని రుజువైపోయింది.

## 8. శరీరం నుండి సువాసనలు వెలువడటం

కల్కి శరీరం నుండి సువాసనలు వెలువడతాయని భాగవతపురాణంలో భవిష్యవాణి చెప్పబడింది. ఆ శ్లోకం ఇలా ఉంది:

**అథతేషాం భవిష్యంతి మనాంసి విశదానివై**
**వాసుదేవాంగరాగాతి పుణ్యగంధానిల స్పృశామ్**
*(భాగవత పురాణము, 12వ స్కందము, 2వ అధ్యాయం, 21 శ్లోకం)*

అనగా 'కల్కి శరీరం నుండి ఎలాంటి సువాసనలు వెలువడుతాయంటే దానివల్ల ప్రజల మనసులు ఆనందభరితమై, నిర్మలమైపోతాయి. ఆయన శరీర సువాసనలు గాలిలో కలిసిపోయి, వాతావరణాన్ని అత్యంత ఆహ్లాదకరంగాను, నిర్మలంగాను మార్చేస్తాయి. మౌలానా ముహమ్మద్ జకరియా గారు అనువాదం చేసిన ఉద్గ్రంథం "షిమాయెల్ తిర్మిజీ" పేజీ 208ను అనుసరించి మహనీయ ముహమ్మద్ (స) శరీరం నుండి సువాసనలు వెలువడటం అనేది

ప్రఖ్యాతి గాంచిన విషయమే. ఇక ఆయన ఎవరితోనైనా చేయి కలిపితే ఆ రోజంతా అతని చేతి నుండి సువాసన వస్తూనే ఉండేది."

ఒకసారి ఉమ్మె సులైత్ (రజి) మహనీయ ముహమ్మద్ (స) చెమటను జమచేశారు. ఆయన(స)గారు దీనికి కారణం ఏమిటని అడుగగా, 'దీన్ని మేము సుగంధాల్లో కలుపుకుంటామని, ఇది అన్ని సుగంధాలకన్నా మిన్న" అని ఆమెగారు సమాధానమిచ్చారు.

## 9. అనుపమ కాంతిమంతమైన ముఖ వర్చస్సు

కల్కి అసామాన్యమైన కాంతివంతమైన ముఖవర్చస్సు కలిగి ఉంటాడు. కాంతులీనుతున్నాయా అన్నంతగా అతని వదనం ప్రకాశిస్తుంటుంది.

విచరన్నాశునా క్షోణ్యాం హయేనా ప్రతిమద్యుతిః
నృపలింగచ్ఛదో దస్యున్కోటి శోనిహనిష్యతి

*(భవిష్య పురాణము 12 స్కందము, 2వ అధ్యాయం, 20వ శ్లోకము)*

బుఖారి షరీఫ్ హదీసును అనుస రించి, మహనీయ ముహమ్మద్(స) ప్రజలందరిలోకెల్లా సౌందర్యవంతుడు ప్రజలందరిలోకెల్లా సాటిలేని, అందరిలోకెల్లా పరాక్రమ శీలి. *(జమ ఉల్ ఫవాయద్, పేజి. 178, హజ్రత్ అనస్ (రజి) ఉల్లేఖనం.)* సర్ విలియం మోయిర్ కూడా మహనీయ ముహమ్మద్ (స)ను అత్యంత సౌందర్య వంతులుగాను, పరాక్రమశీలిగాను, దాతగాను పేర్కొన్నాడు. *(He was says an admiring followers,The handsomest and bravest, the bright faced and most generous of men. Page 523- "The Life of Muhammed ")* మహనీయ ముహమ్మద్ అనుచరులననుసరించి ఆయనగారి మోము తెల్లగాను, గులాబీని పోలి ఉండేదని, ఆయన ముఖంలో సూర్యుడు పరుగెడుతున్నాడా అన్నంతగా ప్రకాశించేదని పేర్కొన్నారు. *(బుఖారి, ముస్లిం, ముస్నద్ అహ్మద్, దలాయెల్ బహీఖి, తిర్మిజీ, తబ్ఖాత్ ఇబ్నె సఅద్.)*

## 10. దైవవాణి ప్రచారకుడు

"కల్కి" అవ్‌తార్ ఔర్ ముహమ్మద్ సాహెబ్" అనే తన గ్రంథంలోని 50, 51 పేజీలలో డాక్టరు వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు ఇలా రాశారు. "కల్కి విషయంలో, అతనే ధర్మాన్నయితే స్థాపిస్తాడో, అది వైదిక ధర్మమని, అతని ద్వారా ఇవ్వబడే బోధనలు, దైవిక బోధనలై ఉంటాయని భారత దేశంలో ప్రఖ్యాతి గాంచింది. మహనీయ ముహమ్మద్ (స) ద్వారా ప్రదిర్శంపబడిన ఖుర్‌ఆన్ , దైవవాణి అనే విషయం సువిదితమే, కొందరు మొండిగా దీన్ని అంగీకరించకపోయినా సరే. ఖుర్‌ఆన్‌లో నైతికత్వం, సదాచారం, ప్రేమ, ఉపకారం మొదలుగా గల సుగుణాలను, సుశీలతను ప్రేరేపించే ఏ భోదనలైతే ఉన్నాయో, అవే వేదాల్లో కూడా ఉన్నాయి. ఖుర్‌ఆన్‌లో విగ్రహారాధనను ఖండించడం జరిగింది, దేవుని ఏకత్వాన్ని బోధించడం జరిగింది. పరస్పరం ప్రేమ సౌభ్రాతృత్వాలకు హితబోధనలున్నాయి. వేదాల్లో 'ఏకం సత్' (సత్యం ఒక్కటే) అనడం జరిగింది. ఇంకా విశ్వ సౌభ్రాతృత్వం లాటి ఉన్నత భావనల ప్రకటన ఉంది." ఏకం ఎవం అద్వితీయం" (ఆయనక్కొడే, ద్వితీయుడు లేడు.) **"ఏకం బ్రహ్మం ద్వితీయనాస్తే, నేహ్నే నాస్తే కించన్"** (దైవం ఒక్కడే, రెండవ వాడు లేడు, లేడు లేడు, ఏ కొంచెమూ లేడు). "నతస్య ప్రతిమ అస్తి" (యజుర్వేదం–32–3) (ఆ పరమేశ్వరుని ఎలాటి ప్రతిమ చేయబడదు) ఇలాటి బోధనలు వేదాల్లో ఉన్నాయి. ఇలా వేదాల్లో ఏకదైవారాధన గురించి ఆదేశిం చటం జరిగింది. ఇక ఖుర్‌ఆన్ బోధనల్ని అనుసరిస్తూ ముస్లింలు రోజుకు ఐదు పూటలు తప్పకుండా నమాజ్ చేస్తారు. అయితే బ్రాహ్మణవర్గంలో త్రికాల సంధ్యను పాటించేవారు బహు అరుదు.

వేదాలు, ఖుర్‌ఆన్ బోధనల్లో కూడా అత్యంత సారూప్యత ఉందనే వాస్తవాన్ని తెలుపటం కూడా సమంజసమనుకుంటున్నాము. ఉదాహరణకు వేదాలు, గీతా, స్మృతుల్లో ఒకే దైవాన్ని ఆరాధించుమనే ఆదేశం ఉంది. ఇంకా తమ వల్ల జరిగిన తప్పిదాలను, పాపాలను క్షమించమని ఆ ఒకే దేవున్ని

విన్నవించుకొమ్మని, వేడుకొమ్మని ఆదేశముంది. ఖుర్ఆన్‌లో ఇలా వచ్చింది.

> "ప్రవక్తా! వారితో ఇలా అను, "నేను కూడా మీలాంటి ఒక మనిషినే. వహీ (దైవవాణి) ద్వారా నాకు ఇలా తెలుపదుతోంది. మీ దేవుడు కేవలం ఒకే దేవుడు. కనుక మీరు నేరుగా ఆయన వైపునకే మరలండి; క్షమించుమని ఆయననే వేడుకోండి. *(హామీమ్ సజ్దాహ్- 6)*

డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్‌గారు ఇలా అంటున్నారు. "కల్కి అవతారము, మహనీయ ముహమ్మద్(స)లో కనబడుతున్న అసామాన్య సారూప్యతను చూసి ఆశ్చర్యమేస్తుంది. ఏ కల్కి అవతారం కోసం భారత ప్రజలు ఎదురుచూస్తూ కూర్చున్నారో, ఆయన వచ్చేశారు, ఆయనే మహనీయ ముహమ్మద్(స). (కల్కి అవతార్- ఔర్- ముహమ్మద్ సాహెబ్ పేజీ-59)

# 5. ఉపనిషత్తులోను మహాప్రవక్త ముహమ్మద్ (స) ప్రస్తావన

వేదాలు, పురాణాల్లోనే కాక, ఉపనిషత్తుల్లో కూడా అక్కడక్కడ మహనీయ ముహమ్మద్ (స)గురించి, ఇస్లామీయ ధర్మం గురించి ప్రస్తావించటం జరిగిది. శ్రీ నాగేంద్రనాథ్ బసూ ద్వారా సంకలనం చేయబడిన హిందీ విశ్వకోశము (Encyclopaedia) లోని ద్వితీయ ఖండములో, ప్రవక్త ముహమ్మద్ (స) మరియు ఇస్లామీయ ధర్మం గురించి ప్రస్తావించబడిన ఉపనిషత్తులోని శ్లోకాలను పొందుపరచటం జరిగింది. పాఠకులకు యదార్థం తెలియాలనే దృష్టితో అందులోని కొన్ని ముఖ్య శ్లోకాలను సమర్పిస్తున్నాము. ఈ శ్లోకాల్లోని ఇంకొక ప్రత్యేకత ఏమిటంటే ఖుర్ఆన్‌లోను, ఇస్లామీయ సాహిత్యంలోను దేవుని కోసం ప్రత్యేకమైపోయిన పదం "అల్లాహ్"నే ఉపయోగించటం జరిగింది.

అస్మాల్లాం ఇల్లె మిత్రావరుణా దివ్యాని ధత్త
ఇల్లల్లె వరుణో రాజ పునర్దుదః – 1

హయామిత్రో ఇల్లాం ఇల్లల్లే ఇల్లాం వరుణో మిత్రస్తేజస్కామః
హోతారమింద్రో హోతారమింద్ర మహాసురీంద్రాః – 2

అల్లో జ్యేష్ఠం, శ్రేష్ఠం పరమం పూర్ణ బ్రాహ్మణం అల్లాం
అల్లో రసూల్ మహామద రకభరస్య అల్లో అల్లామ్ – 3

*– (అల్లోపనిషిత్తు – 1,2,3)*

"ఈ దేవత పేరు అల్లాహ్. ఆయనొక్కడే. మిత్రుడు, వరుణుడు మొదలగునవన్నీ ఆయన గుణములు. వాస్తవంలో అల్లాయే వరుణుడు, సర్వసృష్టితాలకు ప్రభువు. మిత్రులారా! ఆ అల్లాహ్‌నే మీకు ఆరాధ్యునిగా గుర్తుంచుకోండి. ఆయనే వరుణుడు, ఒక మిత్రుని లాగా అందరి పనులు చక్కబెట్టేవాడు, ఆయనే ఇంద్రుడు, శ్రేష్టమయిన ఇంద్రుడు. అల్లాహ్

అందరికన్నా గొప్పవాడు, అందరికన్నా శ్రేష్ఠుడు, అందరికన్నా పరిపూర్ణుడు, ఇంకా అందరికన్నా అత్యధిక పవిత్రుడు. మహనీయ ముహమ్మద్ (స) అల్లాహ్ (పంపిన) శ్రేష్టమైన సందేశహరుడు. అల్లాహ్‌యే ఆద్యము, అల్లాహ్‌యే అంత్యము. మరియు సర్వలోకానికి పోషకుడు. సకల సద్కర్మలు కేవలం అల్లాహ్ కోసమే. వాస్తవంలో సూర్యచంద్రులను, నక్షత్రాలను సృష్టించినవాడు అల్లాహ్‌యే" (అల్లోపనిషత్తు-1,2,3)

పై నుదహరించిన విషయాల ద్వారా అల్లాహ్ ఒక్కడే సర్వశక్తిసంపన్ను డని, మహనీయ ముహమ్మద్ (స) దైవ సందేశహరుడనేది నిర్వివాదాంశం. ఈ ఉపనిషత్తులోని ఇతర శ్లోకాలలో కూడా ఇస్లాం, మహనీయ ముహమ్మద్ (స)ను సమర్థించే విషయాలెన్నో వచ్చాయి.

ఆదల్లా బూకమేకమ్! అల్ల బూక నిఖాదకమ్ – 4

అల్లో యజ్ఞేన హుత్ హుత్వా అల్లా సూర్యచంద్ర్ సర్వనక్షత్రాః – 5

అల్లో ఋషీణాం సర్వదివ్యాం ఇంద్రాయ పూర్వమాయా పరమంతరిక్షా – 6

అల్లః పృథివ్యా అంతరిక్షం విశ్వరూపమ్ – 7

ఇల్లాం కబర్ ఇల్లాంకబర్ ఇల్లాం ఇల్లల్లేతి ఇల్లల్లాః – 8

ఓం అల్లా ఇల్లల్లా అనాది స్వరూపాయ అథర్వణ్ శ్యామా

హుహ్రీ జనాన్ పశూన్ సిద్ధాన్ జల్వరానూ అదుష్టం కురుకురుఫట్ – 9

అసురసంహారిణి హుం హ్రీం అల్లో రసూల్ మహమదరకబరస్యఅల్లో

అల్లామ్ ఇల్లల్లేతి ఇల్లల్లా – 10

*(ఇతి అల్లోపనిషత్తు 4 – 10)*

"సర్వఋషులను పంపినవాడు, సూర్యచంద్రులను, నక్షత్రాలను సృష్టిం చినవాడు అల్లాహ్‌యే. ఆయనే సర్వ ఋషులను పంపించాడు. ఆకాశాన్ని సృష్టించాడు. అల్లాహ్‌నే సర్వవిశ్వాన్ని సృష్టించాడు. అల్లాహ్ అత్యంత శ్రేష్టుడు. ఆయన తప్ప వేరెవ్వరూ ఆరాధ్యుడు లేడు. ఓ భక్తుడా! అల్లాహ్ తప్ప వేర్వెరూ

ఆరాధ్యుడు కాదని పలుకు. అల్లాహ్ 'ఆది' (సృష్టికంటే ముందు) నుండీ ఉన్నాడు. సర్వవిశ్వాన్ని పోషించేవాడు ఆయనే. సర్వచెడుల్ని, సర్వకష్టాలను దూరపరిచేవాడు ఆయనే. ముహమ్మద్ (స) అల్లాహ్ పంపిన సందేశహరుడు. అల్లాహ్‌యే ఈ ప్రపంచానికి పరిపోషకుడు, అల్లాహ్ ఒక్కడని, వేర్వేరూ ఆరాధ్యుడు కాదని ప్రకటించు." (ఇతి అల్లోపనిషత్తు 4-10)

ఆర్య సమాజంతో సంబంధముందని చెప్పబడే బహుకొద్ది మంది విద్వాంసులు, అల్లోపనిషత్తును ఉపనిషత్తుగా పరిగణించరు. ఈ విధంగా దీన్ని ఉపనిషత్తుగా గుర్తించటానికి నిరాకరిస్తారు. వాస్తవంగా చూస్తే వారి వాదనల్లో బలంలేదు. ఈ కారణంగానే హిందూ ధర్మానికి చెందిన అత్యధిక విద్వాంసులు, ప్రజలు వ్యతిరేకుల ఈ వాదాన్ని పట్టించుకోరు. హిందూ ధార్మిక గ్రంథాల ప్రామాణిక ముద్రణాలయం (ప్రెస్)గా గోరఖ్‌పూర్‌లోని "గీతాప్రెస్" ప్రఖ్యాతి గాంచింది. ఇక్కడి నుండి వెలువడే "కళ్యాణ్" అనే (హిందీ) పత్రిక సంపుటాలు అత్యంత ప్రామాణికమయినవిగా గుర్తించబడతాయి. "ఉపనిషద్ అంక్" అనే పేరుతో వెలువడిన ప్రత్యేక సంచికలో (220) ఉపనిషత్తుల సూచికను ఇవ్వటం జరిగింది. ఇందులో అల్లోపనిషత్తును వరుసక్రమం (15)లో చూపించటం జరిగింది. 14వ నెంబరుకెదురుగా అమత్ బిందోపనిషత్తు, 16వ నెంబరుకెదురుగా అవధూతోపనిషత్తు (పద్యం)ను పేర్కొనటం జరిగింది. సంస్కృత పండితుడు అయిన డాక్టరు వేదప్రకాశ్ ఉపాధ్యయ్ కూడా "అల్లోపనిషత్తు"ను ప్రామాణికమైన ఉపనిషత్తుగా పేర్కొన్నారు. (వేదిక సాహిత్యం, ఒక వివేచనము – ప్రదీప్ ప్రకాశన్, పేజి 101, ముద్రణ – 1989 చూడండి)

# 7. ప్రాణ్‌నాథ్ (ప్రణామి) వర్గము వారి బోధనలు

హిందువుల్లోని వైష్ణవ శాఖలో ప్రాణ్‌నాథ్ లేక ప్రణామి వర్గం పేర్కొనదగినది. దీని వ్యవస్థాపకుడు మహామతి ప్రాణ్‌నాథ్. ఈయనగారి అసలు పేరు (జన్మనామం) మేహ్‌రాజ్ ఠాకూర్. ఈయన గుజరాత్ రాష్ట్రంలోని జామ్‌నగర్ పట్టణంలో క్రీ.శ. 1618లో జన్మించాడు. ఈయన మానవులందరికీ ఏకేశ్వరవాదమే (దేవుడు ఒక్కడే) బోధించాడు. ఒకే నిరాకారుడైన దేవుణ్ణి ఆరాధించాలని గట్టిగా ఆదేశించాడు. ఈయన దైవదౌత్యాన్ని సమర్థించేవాడు. ఇది సత్యమయిన, యదార్థమైన భావన అని వక్కాణించారు. (అనగా దేవుడు మానవులను సన్మార్గం చూపించటానికి మానవుల్లో నుండే తన దూతల్ని, లేక సందేశహరుల్ని ఎన్నుకొని, వారి ద్వారా మానవులకు హితోపదేశం చేస్తాడు అని అర్థం).

ఈ సందర్భంలో శ్రీ ప్రాణ్‌నాథ్ జీ ఇలా అంటారు.

"కైబడే కహే పైగంబర్ –పర్ ఏక్ ముహమ్మద్ పర్ ఖతం"

దీని అర్థం ఏమిటంటే "ధార్మిక గ్రంథాల్లో అనేక ప్రవక్తల్ని, దైవసందేహరుల్ని గొప్పవారుగా పేర్కొనటం జరిగింది. కాని ముహమ్మద్ (స) గారితో ప్రవక్తల పరంపర సమాప్తమైపోయింది. దైవసందేశహరుడైన ముహమ్మద్ (స) చివరి ప్రవక్తగా వచ్చారు" (మారిఫత్‌సాగర్, పేజి–39, శ్రీప్రాణ్‌నాథ్ మిషన్, న్యూఢిల్లీ)

శ్రీ ప్రాణ్‌నాథ్‌జీ వేరొక చోట ఇలా వ్రాశారు:

**"రసూల్ ఆవెగా తుంపర్ – లే మేరా ఫుర్మాన్**
**ఆయె మెరే అరస్‌కి – దేఖి సబ్ పహ్‌చాన్"**

అర్థం: (దైవం ఏమంటున్నాడంటే) నా సందేశహరుడు మీ వద్దకు నా సందేశాన్ని తీసుకుని వస్తాడు. అతను ప్రపంచంలోకి వచ్చి, నా అర్ష్ (దైవ సింహాసనం) లేక పరంధాముని అన్ని విధాలా పరిచయం చేయించటానికి మీకు కొన్ని సూచనలు ఇస్తాడు." (మారిఫత్ సాగర్ పేజి–19, శ్రీ ప్రాణ్‌నాథ్ మిషన్ – న్యూఢిల్లీ)

# 8. బౌద్ధమత గ్రంథాలు మహనీయు ముహమ్మద్ (స)

## 1. చివరి బుద్ధుడు మైత్రేయ - మహనీయ ముహమ్మద్ (స)

బౌద్ధమత గ్రంథాల్లోని చివరి, అంతిమ బుద్ధుడు మైత్రేయ్ రాక గురించి భవిష్యవాణులొచ్చాయి. ఆ మైత్రేయ్‌లో ఉండే లక్షణాలన్నీ కూడా మహాప్రవక్త ముహమ్మద్ (స)లో మాత్రమే ఉన్నాయని పండిత్ వేద ప్రకాశ్ ఉపాధ్యాయ్, తన హిందీ గ్రంథం "వేద్ కె రుషి నరాషన్స్, ఖురాన్ కే అంతిమ్ ఈశ్‌దూత్ ముహమ్మద్"లో పేర్కొన్నారు.

బౌద్ధ ధర్మంలో "బుద్ధ" అంటే రుషి లేక ధార్మిక గురువు. గౌతమ బుద్ధుడు, తన అంతిమ సమయంలో తన ప్రియశిష్యుడయిన 'ఆనంద్'తో ఇలా చెప్పాడు.

"నందా! ఈ లోకంలో నేను ప్రథమ బుద్ధుడ్నీ కాదు, అంతిమ బుద్ధుడ్ని కూడా కాను. సత్యాన్ని, పరోపకార బోధనల్ని తెలుపటానికి తగిన సమయంలో మరో బుద్ధుడు ఈ లోకానికి వస్తాడు. అతను పవిత్ర అంతఃకరణం (నిర్మల మనస్సు) కలిగిన వాడై ఉంటాడు. అతని హృదయం పవిత్రమై ఉంటుంది. జ్ఞానంతో, యుక్తితో సంపన్నుడై ఉంటాడు. సమస్త జనులకు నాయకుడై (విశ్వనాయకుడై) ఉంటాడు. నేను ఏ విధంగానయితే ఈ లోకానికి శాశ్వత సత్యాన్ని (అనశ్వర సత్యాన్ని) బోధించానో, అతను కూడా ఈ ప్రపంచానికి అదే విధమైన సత్య బోధనల్ని ఇస్తాడు. విశ్వానికి ఆయన పరిశుద్ధమైన, పరిపూర్ణమైన జీవన మార్గాన్ని చూపిస్తాడు. నందా! అతని పేరు "మైత్రేయ్" అయి ఉంటుంది. (Gospel of Buddha by Carus, Page 217).

'బుద్ధుడు' అనే దానికి అర్థం 'బుద్ధిజ్ఞానాలు కలిగినవాడు' అని వస్తుంది. బుద్ధులు మానవులే అయి ఉంటారు, దేవతలు మొదలై వారు కారు. (It is only a human being that can be Buddha, a diety cannot)

- Mohammad in Buddist Scriputers - P-1. మైత్రేయ్‌కు అర్థం దయ, కనికరం కలవాడు అని వస్తుంది.

## 2. మైత్రేయ్‌తో ముహమ్మద్ (స) సారూప్యత

చివరి బుద్ధుడైన 'మైత్రేయ్'లో బుద్ధునిలో ఉండే సర్వలక్షణాలు కలిగి ఉండటం స్వాభావికమైనది. బుద్ధునిలో కొన్ని ప్రముఖ లక్షణాలు ఈ విధంగా ఉంటాయి.

1. అతను ధనవంతుడు, భాగ్యవంతుడు, సంతృప్తి కలిగినవాడై ఉంటాడు.
2. అతను సంతానం కలిగి ఉంటాడు.
3. అతను దాంపత్య జీవితం గడిపేవాడునూ, అధికారాన్నీ కలిగి ఉంటాడు.
4. అతను తన సహజ, సంపూర్ణ ఆయుష్షు వరకు జీవిస్తాడు. (Warren Page - 79)
5. అతను తన పనుల్ని తాను స్వయంగానే చేసుకుంటాడు. (The Dhammapada, SBE, Vol-X Page - 67)
6. బుద్ధులు కేవలం ధార్మిక ప్రచారకులు మాత్రమే అయి ఉంటారు.
   The Thadagatas are only Preachers. (The Dhammapada SBE Vol.X, Page - 67)
7. బుద్ధుడు ఏకాంతంతో ఉన్న సమయంలో, దైవం అతని వద్దకు అతని మిత్రుల రూపంలో దేవతల్ని, రాక్షసుల్ని పంపిస్తాడు.
   (Saddharma Pundarika SBE Vol.XXI , Page - 225).
8. లోకంలో ఒకే సమయంలో కేవలం ఒకే బుద్ధుడుంటాడు.
   The Life and Teachings of Buddha (Angarika Dhammapada, Page - 84)

9. బుద్ధుని అనుయాయులు (అనుచరులు) విధేయులుగాను, దృఢ వర్తనులు గాను ఉంటారు. వారిని తమ మార్గం నుండి ఎవరూ కూడా కదిలించలేరు. (The Dhammapada SBE Vol.X, Page - 67)
10. మానవుడెవ్వడూ అతని గురువుకాడు.
(Romantic History of Buddha - By Beal Page - 241.)
11. ప్రతిబుద్ధుడు తనకంటే పూర్వం వచ్చిన బుద్ధని గురించి తెలుపుతాడు. తన అనుయాయుల్ని "మార్" నుండి తప్పించుకోవాలని ఆదేశిస్తాడు.
(The Dhammapada SBE Vol.X, Page - 64)
"మార్" అంటే అర్థం చెడునూ, వినాశాన్ని వ్యాపింపజేసేవాడు, అనగా షైతాన్ అని అర్థం.
12. సామాన్య మానవుల కంటే బుద్ధుల మెడ ఎముక దృఢంగా ఉంటుంది. అందుకని వారు మెడ త్రిప్పినప్పుడు, తమ పూర్తి శరీరాన్ని త్రిప్పు కుంటారు.

చివరి బుద్ధడైన "మైత్రేయ్"లో పైనుదహరించిన లక్షణాలేకాక, అతను కనికరం కలవాడని, బోధి వృక్షం క్రింద సభను ఏర్పాటు చేసేవాడని కూడా తెలుపటం జరిగింది. ఈ వృక్షం క్రింద బుద్ధునికి జ్ఞానోదయం కలుగుతుంది.

డాక్టర్ వేదప్రకాశ్ ఉపాధ్యాయ్ గారు తన గ్రంథం "నరాషన్స్–అంతిమ్ రుషి"లో ఈ లక్షణాలు, గుణాలూ, ప్రత్యేకతలన్నీ మహనీయ ముహమ్మద్ (స) గారి జీవితంలో లభిస్తాయని, అందుకని చివరి బుద్ధుడైన "మైత్రేయ్" మహనీయ ముహమ్మద్ (స) తప్ప వేరెవ్వరూ కారని ప్రామాణిక సాక్ష్యాధారాలతో నిరూపించారు.

ఆయన గారు సమర్పించిన వాస్తవాలను ఉన్నదున్నట్లు ఈ క్రింద పొందుపరచటం జరిగింది.

మహనీయ ముహమ్మద్ (స) ఐశ్వర్యవంతుడు, ధనికుడు అనే విషయం దివ్యఖుర్ఆన్ ఆయత్ ద్వారా తేటెల్లమవుతోంది.

"నిన్ను పేదవానిగా కనుగొన్నాము. మేము నిన్ను ధనవంతునిగా చేశాము." (ఖుర్ఆన్ : 8÷93)

మహనీయ ముహమ్మద్ (స) దైవదౌత్య పదవిని చేపట్టటానికి చాలా ముందే ధనికులై పోయారు. ఆయన గారి వద్ద అనేక అశ్వాలుండేవి. ఆయన సవారీ కోసం ప్రఖ్యాతి గాంచిన "ఖస్వా" పేరుగల ఒంటె ఉండేది. దీని మీదనే ఆయన మక్కా నుండి మదీనా వరకు ప్రయాణించారు. ఇదికాక ఇరువై ఆడ ఒంటెలుండేవి. వాటి పాలు ఆయనకు, ఆయన కుటుంబీకులకే కాక, వచ్చి పోయే అతిథులకు కూడా సరిపోయేది. ఒంటెల పాలు మహనీయ ముహమ్మద్ (స), ఆయన సంతానానికి ప్రధాన ఆహారంగా ఉండేది. ఆయన గారి వద్ద ఏడు మేకలుండేవి. వాటి ద్వారా కూడా పాలు లభించేవి. మహనీయ ముహమ్మద్ (స) గారి వద్ద పాల కోసం గేదెలుండేవి కావు. అరబ్బు దేశంలో గేదెలుండవు. (Life of Muhammed - Sir William Muir Page 545 - 554 - Cambridge Edition) ఆయన గారి వద్ద ఏడు ఖర్జూరపు తోటలుండేవి. ఆ తరువాత ధార్మిక కార్యక్రమాల కోసం వాటిని ఆయన విరాళంగా ఇచ్చేశారు.

మహనీయ ముహమ్మద్ (స) వద్ద మూడు వివిధ స్థలాల్లో ఎన్నో బీగాల వ్యవసాయ క్షేత్రములు ఉండేవి. ఆయన గారు ఎన్నో చెలమలకు (బావులకు) యజమాని. అరబ్బుదేశం ఎడారి ప్రాంతమైనందున, చెలమ (లేక బావి) ఎంతో విలువైన పెన్నిధిగా గుర్తించబడేది. ఆయన గారికి పన్నెండు మంది సతీ మణులు, నలుగురు కుమార్తెలు, ముగ్గురు కుమారులుండిరి. బుద్ధునిలోని ప్రత్యేకతల్లో పత్ని, సంతానం కలిగి ఉండటం అనేది రెండవ ప్రత్యేకత. మహనీయ ముహమ్మద్ (స)కు పూర్వం భారత దేశంలో వచ్చిన బుద్ధుల్లో ఈ ప్రత్యేక లక్షణం నామమాత్రంగానే ఉండేది. అయితే మహనీయ ముహమ్మద్ (స)లో మాత్రం ఈ ప్రత్యేక లక్షణం పన్నెండు రెట్లు అధికంగా ఉంది. (Life of Muhammed - Sir William Muir Page 545 - 554 - Cambridge Edition)

మహనీయ ముహమ్మద్ (స) ప్రభుత్వాధికారాన్ని కూడా చేబట్టారు. తన జీవితంతోనే గొప్ప గొప్ప రాజుల్ని, నాయకుల్ని ఓడించి, వారిని వశపరచు కున్నారు. అరబ్బు దేశానికి చక్రవర్తి అయి కూడా, ఆయన మునుపటి లాగే (సామాన్య) ఆహారం తీసుకునేవారు. (The fare of the desert seemed most congenial to him, even when he was Sovereign of Arabia) **The Speaches and table talk of the Prophet Mohammed** By Lanepole)

మహనీయ ముహమ్మద్ (స) తమ సహజ వయస్సు వరకు జీవించారు. చిరుప్రాయంలో ఆయన పరమపదించలేదు. లేక ఎవరితోను వధించబడలేదు.

మహనీయ ముహమ్మద్ (స) తన పనుల్ని స్వయంగా తన చేతులతో చేసుకునేవారు. ఆయన జీవితాంతం ధార్మిక ప్రచారంచేశారు. ఆయన ధార్మిక ప్రచారకునిగానే జీవితం గడిపారని అనేక చరిత్రకారులు ధృవపరుస్తారు. (Mohammed and Mohammadnism By Bosworth Smith Page - 98)

మహనీయ ముహమ్మద్ (స) తనకు పూర్వం వచ్చిన రుషులను, ప్రవక్తలను దైవసందేశహరులను సమర్థించారు. ఈ విషయం కోసం ఖుర్ఆన్ మొత్తాన్ని మీరు పరిశీలించవచ్చు. ఉదాహరణకు ఖుర్ఆన్ రెండవ సూరాలో ఇలా ఉంది:

> "ముస్లిములారా! ఇలా ప్రకటించండి: మేమంతా అల్లాహ్‌నూ, ఆయన మా వైపునకు పంపిన హితోపదేశాన్ని విశ్వసించాము. ఇంకా ఇబ్రాహీం, ఇస్మాయీలు, ఇస్‌హాఖు, యాఖూబు, యాఖూబు సంతానంపై అవతరించిన దానినీ; మూసాకూ, ఈసాకూ ఇతర ప్రవక్త లందరికీ వారి ప్రభువు ప్రసాదించిన దానినీ మేము విశ్వసించాము. వారిలో ఏ ఒక్కరి పట్లా మేము భేదభావం చూపము. మమ్మల్ని మేము ముస్లిములుగా అల్లాహ్‌కు సమర్పించుకున్నాము."
>
> *(ఖుర్ఆన్: అల్ బఖర-136)*

మహనీయ ముహమ్మద్ (స) తన అనుయాయుల్ని షైతాన్ బారిన పడకుండా జగ్రత్త వహించాలని పదేపదే హెచ్చరించేవారు. షైతాన్ నుండి తప్పించుకోవటానికి గాను ఖుర్ఆన్‌లో ఇలా చెప్పటం జరిగింది. "షైతాన్‌ను స్నేహితుడుగా చేసుకునే మనిషిని వాడు మార్గం తప్పించి మరీ వదలిపెడతాడు, నరకయాతన వైపునకు మార్గం చూపుతాడు. (అల్ హజ్–4)

మహనీయ ముహమ్మద్ (స) అనుయాయులు, ఆయన గారు చూపించిన మార్గాన్ని ఎన్నడూ విడనాడలేదు, వారు ఆ మార్గం నుండి తప్పి పోవటం గాని, చలించటంగాని జరగలేదు. వారు ఆయన గారి శిష్యరికంలో, ప్రేమలో నికార్సుగా తేలారు, (వారు తమ శరీరాల్ని, మనస్సుల్ని, ఆత్మల్ని కూడా ఆయన ముందు కానుకలుగా సమర్పించుకోవటానికి వెనుకాడలేదు) ఘోరమైన కష్టనష్టాలను ఎదుర్కొన్నప్పటికి, తమ బొందిలో ప్రాణమున్నంత వరకు వారు ఆయన్ను విడనాడలేదు.

ప్రపంచంలో మహనీయ ముహమ్మద్ (స) గారు బుద్ధునిగా (ప్రవక్తగా) వచ్చినప్పుడు, వేరే దేశంలోను వేరొక బుద్ధుడు అయి ఉండలేదు. ఆయన గారు బుద్ధునిగా (ప్రవక్తగా) ఏతెంచినప్పుడు, ప్రపంచసామాజిక, ఆర్థిక పరిస్థితులు హీనాతిహీనంగా ఉన్నాయి.

ప్రపంచంలోని ఏ మనిషి కూడా ఆయనకు గురువుకాదు. ఆయన గారికి చదువనూ, వ్రాయనూ కూడా రాదు. అందుకనే ఆయన్ను "ఉమ్మి" (చదువనూ, వ్రాయనూ రానివాడు) అనటం జరిగింది. దేవుని ద్వారా, మహనీయ ముహమ్మద్ (స) హృదయఫలకంపై అవతరించిన ఆయతుల సమూహాన్నే "ఖుర్ఆన్" అంటారు.

ప్రతి బుద్ధుని కోసం జ్ఞానవృక్షం అవశ్యకము. ఒక బుద్ధుని కోసం జ్ఞాన వృక్షంగా రావిచెట్టు, ఇంకొకరికి మర్రిచెట్టు, వేరొకరికి మేడిచెట్టు జ్ఞాన వృక్షంగా ఉపయోగించబడింది. బుద్ధుని కోసం పేర్కొనబడిన జ్ఞాన వృక్షం కఠినమైన, దృఢమైన కర్రగల చెట్టుగా చెప్పబడింది. (According to some

of the modern Buddhist Scholars the Bo-tree of the Buddha Maitreya is the Ironwood tree. - **Mohammad in Buddhist scriptures,** Page - 64)

మహనీయ ముహమ్మద్ (స) కోసం; హుదైబియా ప్రాంతంలో ఒక గట్టి, దృఢమైన కర్రగల వృక్షం ఉండేది. దాని క్రింద ఆయన సభ కూడా ఏర్పాటు చేశారు.

'మైత్రేయ'కు అర్థం దయ, కనికరాలు మిక్కుటంగా కలిగిన స్వభావం అని వస్తుంది. క్రీశ. 1930, లీడర్ పత్రికలోని పేజి-7, కాలం -3లో ఒక బౌద్ధుడు, మైత్రేయకు అర్థం "కారుణ్యం" అని పేర్కొన్నాడు. మహనీయ ముహమ్మద్ (స) దయ, కారుణ్యాలకు ప్రతీక. ఈ కారణంగానే ఆయన్ను "రహ్మతుల్-లిల్-ఆలమీన్" అంటే "సకల లోకాలకు కారుణ్యమూర్తి"గా పేర్కొనటం జరుగుతుంది. **"ఓ ప్రవక్తా! మేము నిన్ను ప్రపంచ మానవులకు కారుణ్యంగా పంపాము."** (అల్ అంబియా-107) (నరాషన్స్-అంతిమ్ రుషి పేజి 54-58)

స్వర్గంలోని జ్ఞానవృక్షం సువిశాలమైన స్థలంలో వ్యాపించి ఉంది. బుద్ధుడు తదేక దృష్టితో (కన్నార్పకుండా) దాన్ని తిలకిస్తాడని చెప్పబడింది.

మహనీయ ముహమ్మద్ (స) కూడా స్వర్గంలో, అర్ష్ (దైవసింహాసనం)కు కుడి వైపున ఒక మహావృక్షాన్ని చూశారు. ఈ వృక్షరాజం ఎంత విశాలమైన స్థలంలో వ్యాపించి ఉందంటే, ఒక అశ్వరోహి, దాదాపు వంద సంవత్సరాల్లో కూడా దాని నీడను దాటిపోలేదు. ("In paradise there is a tree (such) that a rider cannnot corss its shade even in hundred years." - **Mohammad in Buddhist Scriptures** Page -79) మహనీయ ముహమ్మద్ (స) ఈ స్వర్గవృక్షాన్ని కన్నార్పకుండా చూశారు.

మైత్రేయ ఎవరివైపన్నా తిరిగినప్పుడు, తన సర్వశరీరాన్ని త్రిప్పుకుంటాడని చెప్పటం జరిగింది. మహనీయ ముహమ్మద్ (స) కూడా ఎవరైనా ఒక

మిత్రుని వైపు తిరిగినప్పుడు, సర్వశరీరాన్ని త్రిప్పుకునేవారు. ("If he turned in converstation towards friend he turned not partially but his full face and his whole body" - **The Life of Mohammad** by William Muir, Page - 512)

పై క్రమంగా బౌద్ధగ్రంథాల్లో ఏ మైత్రేయ రాబోతున్నాడనే భవిష్యవాణి చెప్పబడిందో, అది మహనీయ ముహమ్మద్ (స) మాత్రమే అనేది రుజువై పోయింది.

# జైన మతము - మహనీయ ముహమ్మద్ (స)

డాక్టర్ పి. హెచ్. చోబె ఇలా వ్రాశారు:

"మహనీయ ముహమ్మద్ (స) గారిని నేను కల్కి అవతారంగా స్వీకరిస్తాను. పురాణాల్లో ఈ అవతారం (ప్రవక్త) గురించిన ప్రస్తావన ఉంది. బుద్ధావతారం తరువాత కలికి అవతారం వస్తాడని చెప్పబడింది. అతని జననం "శంబల్" పేరు గల బస్తీలో ఒక పూజారి వంశంలో అవుతుందని తెలుప బడింది. అతని సవారి అశ్వమని, అతని ఆయుధం ఖడ్గమని చెప్పబడింది. అతను ప్రపంచమంతటిలోనూ తన సత్య ధర్మాన్ని పరిచయం చేసి, స్థాపిస్తాడని తెలుపటం జరిగింది. (వివరాల కోసం కల్కి పురాణం చూడండి)"

జైన మత విద్వాంసులు కూడా, కల్కి అవతారం గురించి పేర్కొన్నారు. స్వామి మహవీరుని నిర్యాణం (మరణం) తరువాత వేయి సంవత్సరాలకు, కల్కి అవతారం ఉద్భవిస్తాడని ధృవీకరించారు. స్వామీ మహావీరుని నిర్వాణ సంవత్సరం, క్రీ.పూ. దాదాపు 571 అని నిర్ధారణకు వచ్చారు. ఈ విధంగా వేయి సంవత్సరాలు గడిచిన తరువాత కల్కి అవతరాము వచ్చే సమయం ఆసన్నమవుతుంది. కల్కి అవతారము ఏ కాలంలో ఉద్భవిస్తాడని చెప్పటం జరిగిందో, మహనీయ ముహమ్మద్ (స) జన్మించింది కూడా అదే కాలం. కల్కి అవతారానికి సంబంధించిన వివిధ ప్రత్యేకతలు, గుణాలు, మహనీయ ముహమ్మద్ (స)తో ఎంతో సారూప్యతను కలిగి ఉన్నాయి. ఒక ప్రఖ్యాతి గాంచిన జైన విద్వాంసుడు తన గ్రంథం "హరి వంశపురాణం"లో మహావీరుని నిర్యాణము జరిగిన 605 నంవత్సరాల 5 నెలల తరువాత శకరాజు జన్మించాడని, ఇంకా సంవంత్. 231 సంవత్సరాల పరిపాలన తరువాత కల్కి అవతారము జన్మించాడని వ్రాశాడు. ఈ అర్థాన్నిచ్చే శ్లోకము ఈ విధంగా ఉంది:

"..................... గుప్తానాం చశ్తద్వయమ్

**ఏక్ వివంశ్ చ వర్షణి కాల్విద్ భిరూదా హుతమ్ - 490**

**చిత్వారింశదేవతాః కల్కిరాజస్య రాజతా**

**తతోద్ జిటంజయోం రాజా స్వాదింద్రపుర సంస్థితః - 491**

*(జినసేన్ కృత హరివంశ్ పురాణ్ అ-60)*

ఇంకొక జైన మత రచయిత "గుణ్‌భద్ర్" స్వామీ మహావీరుని నిర్యాణము జరిగిన వేయి సంవత్సరాల తరువాత కల్కి అవతారము జన్మించాడని "ఉత్తర పురాణం"లో పేర్కొన్నాడు. (Indian Antiquary - Vol.XV, Page 143)

జైనతమగ్రంథ మూడవ రచయిత అయిన "నేమిచందర్' శకరాజు నిర్యాణము జరిగిన 605 సంవత్సరాల, 5 నెలల తరువాత, శక కాలము నుండి 394 సంవత్సరాల, 7 నెలల తరువాత కల్కి అవతారము జన్మించాడని "త్రిలోక్‌సాగర్" అనే తన గ్రంథంలో పేర్కొన్నాడు. ఆ గ్రంథంలో ఈ అర్థాన్నిచ్చే శ్లోకం ఇలా ఉంది:

**పణఛస్సయం వస్సంపణీ మాసజదం గమియ వీర్ ణివుఇదో**

**సగరాజో సో కల్కి చతుణ్వతియ మహిప సగమాసం**

*(త్రిలోక్ సాగర్, పుట. - 32)*

ఈ విధంగా, వివిధ మతాచార్యులు, ఎవరి గురించి అయితే పేర్కొంటూ పోయారో, ఆయన మహనీయ ముహమ్మద్ (స) మాత్రమే అనే విషయం తేటతెల్లమైపోయింది.

వాస్తవానికి కూడా ఒక రాజు, రాజ్యమేలినన్ని రోజులు అతని శాసనాన్ని అతని ఆజ్ఞల్ని ప్రజలు శిరసావహిస్తారు. ఇక ఎప్పుడైతే అతని రాజ్యం లేక అధికారం అంతమైపోతుందో ఆ తరువాత వచ్చిన పరిపాలకుని ఆజ్ఞల్ని ప్రజలు శిరసావహించడం మొదలుపెడతారు. ఇదే విధంగా ఎప్పటి వరకైతే (ఆధ్యాత్మిక రాజు అయిన) ఒక ప్రవక్త, సందేశహరుడు భువిపై ఉంటాడో,

ప్రజలు ఆయన ఆజ్ఞల్ని, ఆదేశాల్ని, హితబోధనల్ని అనుసరిస్తూ వస్తారు. కాని ఆయన గడిచిపోయిన తరువాత కాలక్రమేణా ఆయన ఆదేశాల్లో బోధనల్లో చేర్పులు, మార్పులు చోటుచేసుకోనారంభిస్తాయి. చివరికి నిజధర్మం వికృత రూపం దాలుస్తుంది. అందుకనే దైవం మరో ప్రవక్తను, అవతారాన్ని లేక తన సందేశహరుణ్ణి పంపిస్తాడు. ఇక ప్రజలు ఆ ప్రవక్త లేక సందేశహరుని ఆదేశాల్ని, హితబోధనల్ని అనుసరించనారంభిస్తారు. ఈ విధంగానే మనం నేడు చివరి ప్రవక్త లేక చివరి "కల్కి" అవతారమైన మహనీయ ముహమ్మద్ (స) (ఆధ్యాత్మిక) అధికారం మరియు అధీనంలో ఉన్నాము. ఇక ఇప్పుడు ప్రళయం వరకు ఆయన ప్రభుత్వమే (అనగా ఆయన ఇచ్చిన నీతి బోధనలే) చెలామణిలో ఉంటాయి. పురాణాలు, ఖుర్ఆన్ ఇంకా ఇతర ధార్మిక గ్రంథాలు దీనికి సాక్ష్యం చెబుతున్నాయి. కనుక ఈ చివరి దైవ ప్రవక్త (హజ్రత్ ముహమ్మద్ (స) గారి "అధికారం"లో ఉంటూ ఆయన ఉపదేశించిన బోధనల్ని, పద్ధతుల్ని అనుసరించడం ఆధ్యాత్మికంగానూ, క్రియా రూపంగానూ సముచితము, సమంజసము. ఈ విధంగా మనం ఇహపర, రెండు లోకాల్లోనూ సఫలులవుతాము.

అందుకోసమని ఈ చివరి ప్రవక్త, "కల్కి అవతారం" అయిన మహనీయ ముహమ్మద్ (స) గారి హితోధనల్ని, ఆదేశాల్ని అనుసరించటమే ఆయన పట్ల నిజమైన ప్రేమకు చిహ్నంగా, ఆయనకు నిజమైన శ్రద్ధాంజలి ఘటించటంగా పేర్కొనబడుతుంది. ఇంకా దైవం ముందు ఆత్మార్పణకు ఇదే సరిమైన మార్గమనబడుతుంది. (కాంతి, మాస పత్రిక (న్యూఢిల్లీ) జులై 1997, సంచిక, పేజి 33,34).

**Hazrat Muhammad**
**Aur Bharatiya Dharm Grandh**
**TIP : 237 (Telugu)**

సత్యం ఎల్లప్పుడూ స్పష్టంగానే ఉంటుంది. దానికి సాక్ష్యం అవసరం లేదు. సత్యాన్ని మనం అర్థం చేసుకోలేక పోవటం లేదా కొందరు దీన్నుండి మనల్ని దూరం చేయడా నికి ప్రయత్నంచడం వేరే విషయం. అంతిమ ప్రవక్త మహనీయ ముహమ్మద్ (స) రాకకు సంబంధించిన భవిష్య వాణులు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తుల్లో ఉన్నాయన్న వాస్తవం మరుగున ఉండలేకపోయింది. మానవతా వాదులు సత్యాన్వేషకులైన విద్వాంసులు ఈ విషయానికి సంబంధించి నిరాకరించలేని సాక్ష్యాధారాలను చూపించారు. దానివల్ల సత్యం ప్రస్ఫుట మయ్యింది.


**TELUGU ISLAMIC PUBLICATIONS TRUST** (Regd.)
Sandhesha Bhavanam, Chatta Bazar,
Hyderabad - 500 002. Ph:040-24564583

ISBN-978-81-88241-88-0